AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 158 | బుధవారం 31, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

# వంట అయినంక గరిటె తిప్పినట్లు..

- నియామక పత్రాల జారీ పేరుతో కాంగ్రెస్ సర్కారు హడావుడి
- ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలుపై శ్రద్ధ చూపాలి
- కాంగ్రెస్ సర్కారుపై హరీశ్‌రావు సెటైర్లు..!

స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమం 'వంట అయినంక గరిటె తిప్పినట్లు' ఉందంటూ మాజీ మంత్రి హరీ శ్‌రావు సెటైర్లు వేశారు. ఉద్యోగ భర్తీ ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే.. తమ ప్రభుత్వ ఘనతగా నియామక పత్రాల జారీ పేరుతో కాంగ్రెస్ సర్కారు హడావుడి చేస్తుండడం దౌర్భాగ్యమన్నారు. ఫిబ్రవరి ఒకటిన గ్రూప్-1 నోటిఫికేషన్ ఇస్తామని కాంగ్రెస్ ప్రచారం చేసిందని.. దాని నుంచి విద్యార్థుల దృష్టి మరల్చే ందుకు ముందు రోజున స్టాఫ్ నర్సులకు నియామక పత్రాల జారీ కార్యక్రమాన్ని హంగు ఆర్భాటంతో నిర్వహిస్తుందన్నారు.



2లో



# కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

రాష్ట్రంలో వచ్చే వేసవిలో తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. కేవలం గోదావరి, కృష్ణా నదుల నుంచే రాష్ట్రమంతటికీ నీళ్లు ఇవ్వటం కాకుండా, కొత్తగా ఏర్పడ్డ రిజర్వాయర్లను తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు అనుగుణంగా కొత్త ప్రతిపాద నలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు తాగు నీటిని సరఫరా చేయటం సులభమవుతుందని, తక్కువ ఖర్చుతో సాధ్యమవుతుందని అన్నారు.

- వేసవి నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు
- ప్రతి గ్రామానికి మంచినీరు అందించేలా ప్రతిపాదనలు
- తాగునీటికి కొత్తగా ఏర్పాటుచేసిన రిజర్వాయర్ల వినియోగం
- తాగునీటి నిర్వహణా బాధ్యతలు సర్పంచ్‌లకు అప్పగింత
- జల్‌జీవన్ మిషన్ నిధులు వచ్చేలా చర్యలు
- అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సిఎం రేవంత్



వార్త 2లో

# ఎసిబి కస్టడీకి శివబాలకృష్ణ

- 8 రోజులు అనుమతిస్తూ నాంపల్లి కోర్టు ఆదేశాలు
- అనుమతులు, ఆస్తులపై లోతైన విచారణ

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయిన హెచ్‌ఎండిఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణను 8 రోజుల కస్టడీకి ఏసీబీకి అనుమతి ఇస్తూ మంగళవారం నాంపల్లి ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎనిమిది రోజుల పాటు బాలకృష్ణను ఏసీబీ అధికారులు విచారించనున్నారు.



వార్త 2లో



# ఎన్నికల ముందు పూలే గుర్తుకు వచ్చారా

- పదేళ్ల పాలనలో ఆ మహనీయుడిని మరిచారా
- కవిత డిమాండ్‌పై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు

**హైదరాబాద్,** అక్షిత ప్రతినిధి :

తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో మహనీయులు జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేస్తున్న రాజకీయ డిమాండ్‌పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. పదేళ్లుగా లేని విషయం ఇప్పుడే ..అధికారం పోగానే గుర్తుకు వచ్చిందా అని మండిపడుతున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే కవితకు ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఈ అంశంపై ఇటీవల స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసి కవిత వినతిపత్రం కూడా అందజేశారు. అయితే కవిత ప్రతిపాదనపై కాంగ్రెస్ నేతలు ధ్వజమెత్తుతున్నారు. జ్యోతిరావు పూలే విగ్రహం పెట్టాలని ఇప్పుడు గుర్తొచ్చిందా?.. పదేళ్లు మీ ప్రభుత్వంలో ఉండి ఏం చేశారంటూ హస్తం నేతలు మండిపడుతున్నారు.తాజాగా ఇదే అంశంపై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కవితపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో జ్యోతిబాపూలే విగ్రహం ఏర్పాటు విషయం 10 ఏళ్ల వాళ్ల ప్రభుత్వంలో కవితకు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. అప్పుడు ఎవరు అడ్డుకున్నారో ప్రజలకు స్పష్టం చేయాలన్నారు.



# గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ప్రమాణానికి బ్రేక్

తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు నిలుపు చేసిన హైకోర్టు

వార్త 2లో

# జాతిపితకు సిఎం ఘన నివాళి

ప్రభుత్వ క్యాలెండర్ ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,** అక్షిత ప్రతినిధి :

మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతి ఆయనకు గననివాళి అర్పించింది. మంగళవారం లంగర్‌హౌజ్ బాపూఘాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి తదితరులు గాంధీఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించారు. మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు. పలువురు ప్రముఖులు జాతిపితకు నివాళి అర్పించారు.ఇదిలావుంటే సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో మంత్రి కోమ టిరెడ్డి వెంకట్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, హోం సెక్రటరీ జితేందర్, ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కమిషనర్ అంజన్ కుమార్‌లు ఉన్నారు.

# ఇక నేరుగా ప్రజల్లోకి వెళతా

వార్త 2లో

# గద్దర్ విషయంలో మాట నిలబెట్టుకున్న రేవంత్ సర్కార్..

**హైదరాబాద్,** అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ప్రజాకవి గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానన్న రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని తెల్లాపూర్ మున్సిపాలిటీ చేసిన తీర్మానాన్ని హెచ్‌ఎండీఏ ఆమోదించింది. ఈ నేపథ్యంలో విగ్రహ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయిస్తూ మంగళవారం నాడు రేవంత్ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది.

**అన్నీ తానై చూసుకున్న రేవంత్...**

ప్రజా యుద్ధ నౌకగా పేరుగడించిన గద్దర్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. ఆయన మరణించిన సమయంలో రాజకీయ పార్టీలు స్పందించిన తీరు అప్పట్లో చర్చకు దారి తీశాయి.



వార్త 2లో




# మైనార్టీలకు మీరు చేసిందేమిటి ? కెటిఆర్‌కు షబ్బీర్ అలీ ప్రశ్న

# వంట అయినంక గరిటె తిప్పినట్లు..

నియామక పత్రాల జారీ పేరుతో కాంగ్రెస్ సర్కారు హడావుడి

ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలుపై శ్రద్ధ చూపాలి

కాంగ్రెస్ సర్కారుపై హరీశ్‌రావు సెటైర్లు..!

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమం 'వంట అయినంక గరిటె తిప్పినట్లు' ఉందంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు వేశారు. ఉద్యోగ భర్తీ ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే.. తమ ప్రభుత్వ ఘనతగా నియామక పత్రాల జారీ పేరుతో కాంగ్రెస్ సర్కారు హడావుడి చేస్తుండడం దౌర్భాగ్యమన్నారు. ఫిబ్రవరి ఒకటిన గ్రూప్-1 నోటిఫికేషన్ ఇస్తామని కాంగ్రెస్ ప్రచారం చేసిందని.. దాని నుంచి విద్యార్థుల దృష్టి మరల్చేందుకు ముందు రోజున స్టాఫ్ నర్సులకు నియామక పత్రాల జారీ కార్యక్రమాన్ని హంగు ఆర్భాటంతో నిర్వహిస్తుందన్నారు. చేయని పనులకు డబ్బా కొట్టుకోవడం బదులు.. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలుపై శ్రద్ధ చూపాలని హరీశ్‌రావు హితవు పలికారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం ఘనతే..

తెలంగాణ వైద్యారోగ్య రంగాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేర్చే లక్ష్యంలో భాగంగా పెద్ద సంఖ్యలో ఆసుపత్రుల నిర్మాణంతో పాటు జిల్లాకో మెడికల్ కాలేజీ బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ క్రమంలో వైద్య సిబ్బంది కొరత లేకుండా ఉండేందుకు మెడికల్, నర్సింగ్, పారామెడికల్, ఫార్మాసిస్టు, ఇతర సిబ్బంది రిక్రూట్మెంట్‌కు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 5,204 స్టాఫ్ నర్స్‌పోస్టులకు 2022 డిసెంబర్ 30న నోటిఫికేషన్ విడుదల చేయగా.. 2023 జూన్ 22న 1,890 పోస్టులను కలుపుతూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 7,094కు పెరిగిందని తెలిపారు. 2023 ఆగస్టు 2న ఉద్యోగాలకు పరీక్ష నిర్వహించి, తుది ఫలితాలు విడుదల చేసే సమయానికి ఎన్నికల కోడ్ మొదలైందన్నారు. దాంతో తుది ఫలితాల విడుదలకు తాత్కాలిక ఆటంకం కలిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రస్థాయి కార్యక్రమం నిర్వహిస్తూ, నియామక పత్రాలు ఇచ్చే పేరిట హడావుడి చేస్తూ స్టాఫ్ నర్సు నోటిఫికేషన్ తమ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకుంటున్నదని విమర్శించారు.

# ఎసిబి కస్టడీకి శివబాలకృష్ణ

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయిన హెచ్ఎండిఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణను 8 రోజుల కస్టడీకి ఏసీబీకి అనుమతి ఇస్తూ మంగళవారం నాంపల్లి ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎనిమిది రోజుల పాటు బాలకృష్ణను ఏసీబీ అధికారులు విచారించనున్నారు. విచారణ సందర్భంగా బ్యాంక్ లాకర్లు ఓపెన్ చేయనున్నారు. శివ బాలక్రిష్ణ మోసాలపై ఏసీబీ అధికారులు విచారణ చేయనున్నారు. శివ బాలకృష్ణ పని చేసిన సమయంలో ప్రాజెక్ట్ ఫైల్స్ అన్ని పరిశీలించాలని ఏసీబీ నిర్ణయించింది. ఈ మేరకు హెచ్ఎండిఏ నుంచి ఫైల్స్‌ను తెప్పించుకుని విచారణ చేయనున్నారు. 10 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ కోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిపిన నాంపల్లి ఏసీబీ కోర్టు 8 రోజుల కస్టడీకి అనుమతిచ్చింది. వివిధ మీడియాల్లో వచ్చిన కథనంపై అధికారులు విచారణ వేగవంతం చేయనున్నారు. పుప్పాలగూడలో రూ. వేయి కోట్ల ప్రాజెక్టు అనుమతులపై అవకతవకలు జరిగాయని.. దానికి సంబంధించిన ఫైల్స్ హెచ్ఎండిఏ ఇవ్వాలని కోరుతూ సంబంధిత అధికారులకు ఏసీబీ లేఖ రాసింది. హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్.. ప్రస్తుత రెరా సెక్రటరీ శివబాలకృష్ణ, ఆయన బంధువుల ఇళ్లు, కార్యాలయాలలో ఏసీబీ అధికారులు ఐదు రోజుల క్రితం సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో.. ఎనిమిది బృందాలుగా విడిపోయిన ఏసీబీ అధికారులు బుధవారం తెల్లవారుజామున 5 గంటల నుంచే రాష్ట్రవ్యాప్తంగా 17 చోట్ల సోదాలు చేశారు. మణికొండలోని ఆయన నివాస గృహంలో, అమీర్‌పేటలోని హెచ్ఎండీఏ కార్యాలయంలో కూడా తనిఖీలు చేశారు. 2018-2023 కాలంలో హెచ్ఎండీఏ ఎ÷-లానింగ్ విభాగంలో కీలక స్థానంలో పనిచేసిన శివబాలకృష్ణ.. అధికార దుర్వినియోగానికి పాల్పడడం ద్వారా కోట్లాది రూపాయల ఆస్తులు అక్రమంగా కూడబెట్టినట్టు వచ్చిన ఆరోపణలు, వాటిపై తాజా ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. ఏసీబీ జాయింట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో మణికొండలోని ఆయన ఇంటిలో సోదాలు నిర్వహించి, పదికి పైగా ఐఫోన్లు.. అత్యంత ఖరీదైన 50 వాచీలు.. కట్టలు కట్టలుగా నగదు.. ఆయన బీరువాలో 5 కిలోల బంగారు నగలు, 70 ఎకరాలకు సంబంధించిన భూముల పత్రాలు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ప్రమాణానికి బ్రేక్

## తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు నిలుపు చేసిన హైకోర్టు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారానికి హైకోర్టులో బ్రేక్ పడింది. యథాతథ స్థితిని కొనసాగించాలంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీరుల్లా ఖాన్‌లు ఎన్నికైన విషయం తెలిసిందే. అయితే ఎమ్మెల్సీల నియామకంపై బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టులో సవాల్ చేశారు. గతంలో తాము వేసిన పిటిషన్‌పై విచారణ తేలే వరకు ఎమ్మెల్సీల నియామకాలు ఆపాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణకు రాగా.. యథాతథంగా కొనసాగించాలంటూ న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 8కి హైకోర్టు వాయిదా వేసింది. ఈ మేరకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లను నియమించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై రాష్ట్ర హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం యథాతథ స్థితినే కొనసాగించాలని, తాము తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు కొత్త సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించవద్దని తన ఆదేశాల్లో పేర్కొన్నది. దాంతో హైకోర్టు తదుపరి ఉత్తర్వులు ఇచ్చేదాకా ప్రొఫెసర్ కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లు ప్రమాణం చేయడానికి వీల్లేకుండా పోయింది.ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్‌ఖాన్‌లను నియమించడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. దాంతో కోర్టు తాజా ఉత్తర్వులు ఇచ్చింది. కొద్ది నెలల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దాసోజు శ్రవణ్, సత్యనారాయణలను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు నామినేట్ చేసింది. అయితే గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వారి పేర్లను తిరస్కరించారు.అయితే గవర్నర్ తమ నియామకాలకు ఆమోదం తెలుపకపోవడంపై దాసోజు శ్రవణ్, సత్యనారాయణ రాష్ట్ర హైకోర్టుకు వెళ్లారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టికల్ 171 ప్రకారం తమను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసిందని.. దాన్ని తిరస్కరించే హక్కు గవర్నర్ లేదని వారు పేర్కొన్నారు. ఆ పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఈలోపే కాంగ్రెస్ ప్రభుత్వం కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రతిపాదించడం, గవర్నర్ ఆమోదం తెలపడంపై దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టుకు వెళ్లారు.



# కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

వేసవి నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

ప్రతి గ్రామానికి మంచినీరు అందించేలా ప్రతిపాదనలు

తాగునీటికి కొత్తగా ఏర్పాటుచేసిన రిజర్వాయర్ల వినియోగం

తాగునీటి నిర్వహణా బాధ్యతలు సర్పంచ్‌లకు అప్పగింత

జల్‌జీవన్ మిషన్ నిధులు వచ్చేలా చర్యలు

అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సిఎం రేవంత్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలో వచ్చే వేసవిలో తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. కేవలం గోదావరి, కృష్ణా నదుల నుంచే రాష్ట్రమంతటికీ నీళ్లు ఇవ్వటం కాకుండా, కొత్తగా ఏర్పడ్డ రిజర్వాయర్లను తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు అనుగుణంగా కొత్త ప్రతిపాద నలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు తాగు నీటిని సరఫరా చేయటం సులభమవుతుందని, తక్కువ ఖర్చుతో సాధ్యమవుతుందని అన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, రంగనాయక్ సాగర్ లాంటి కొత్తగా ఏర్పడ్డ రిజర్వాయర్లన్నింటినీ తాగునీటికి వాడుకోవాలని అన్నారు. మంచినీటి సరఫరా నిర్వహణా బాధ్యతలను సర్పంచ్‌లకు అప్పగించాలన్నారు. దీంతో వారు కూడా బాధ్యతగా పనిచేస్తారని అన్నారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి విభాగాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ విధులను సర్పంచులకు అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇంటింటికీ నీళ్లను అందించే బాధ్యతను వాళ్లకే ఇవ్వాలని అన్నారు. అందుకు అవసరమైన విధి విధానాలు రూపొందించాలని సూచించారు. గ్రామాల వరకు రక్షిత మంచి నీటిని సరఫరా చేసే బాధ్యతను మిషన్ భగీరథ విభాగమే తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ, నల్లాలు, పైపులైన్ల మెయింటెనెన్స్ మాత్రమే విడిగా సర్పంచులకే అప్పగించాలని చెప్పారు. ఇప్పటివరకు మిషన్ భగీరథలో చేపట్టిన ఇంట్రా విలేజ్ వర్క్స్, ఇంటింటికీ నల్లా నీటిని సరఫరా చేసే నిర్వహణ ఎవరూ పట్టించుకోవటం లేదని ముఖ్యమంత్రి అన్నారు. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ అంశం ఎవరి పరిధిలో లేదని అధికారులు వివరణ ఇచ్చారు. జవాబుదారీతనం లేకపోతే గ్రామాల్లో తాగునీటి సమస్య పెరిగిపోతుందని సీఎం అన్నారు. వందకు వంద శాతం తెలంగాణలో ఇంటింటికీ నల్లా నీళ్లు ఇచ్చినట్లు గత ప్రభుత్వం చెప్పుకోవటంతో నష్టమే తప్ప లాభం లేకుండా పోయిందని ముఖ్యమంత్రి అన్నారు. దీంతో కేంద్రం నుంచి తెచ్చుకునేందుకు వీలున్న జల జీవన్ మిషన్ నిధులు రాకుండా పోయాయని అన్నారు. అందుకే వాస్తవాలను దాచిపెట్టి గొప్పలకు పోవాల్సిన అవసరం లేదని అధికారులను అప్రమత్తం చేశారు. ఇప్పటికీ రాష్ట్రంలో చాలాచోట్ల తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తండాలు, గూడెలు, అటవీ గ్రామాలకు నీళ్లు అందటం లేదని అన్నారు. ఎన్నికల ప్పుడు తాను ఖానాపూర్‌కు వెళితే తాగునీటికి ఇబ్బంది పడుతున్నట్లు చాలా గ్రామాల ప్రజలు తన దృష్టికి తెచ్చిన విషయం గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలకు, ఎన్ని హాబిటేషన్లకు తాగునీరు అందటం లేదో సమగ్రంగా సర్వే చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నెలాఖరుతో సర్పంచుల పదవీకాలం ముగిసిపోతుందని, అధికారులే తాగునీటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని చెప్పారు. సంబంధిత ఇంజనీర్లు అన్ని గ్రామాలకు వెళ్లి నిజ నిర్ధారణ బృందం చేసినట్లుగానే పక్కాగా తాగునీరు అందని హాబిటేషన్ల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. జలజీవన్ మిషన్ నిధులు రాబట్టుకునేలా కొత్త ప్రతిపాదనలు తయారు చేసి కేంద్రానికి పంపించాలని అన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద కేటాయించిన రూ.10 కోట్లలో ఒక కోటి రూపాయలను తాగునీటి అవసరాలకు ఖర్చు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో లభ్యమయ్యే నీటిని ప్రజల తాగునీటి అవసరాలకే మొదటి ప్రాధాన్యంగా అందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని, వాళ్లకు ఆర్థికంగా చేయూతను అందించే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ స్కూళ్లు, గురుకులాలు, హాస్టళ్ల విద్యార్థిని విద్యార్థులు, పోలీసులకు అందించే యూనిఫాంలు కుట్టించే పనిని ఈ సంఘాల మహిళలకు అప్పగించాలని సూచించారు. అవసరమైతే తగిన శిక్షణను ఇచ్చి వారిని ప్రోత్సహించాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికీ రోడ్డు కనెక్టివిటీ లేని గ్రామాలు, హాబిటేషన్లకు రోడ్లను నిర్మించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 422 గ్రామ పంచాయతీలు, 3177 ఆవాసాలకు ఇప్పటికీ రోడ్డు కనెక్టివిటీ లేదని అధికారులు సీఎం నివేదించారు. వీటన్నింటికీ తారు రోడ్లు వేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే ఉపాధి హామీ నిధులను లింక్ చేసి వీటిని పూర్తి చేయాలని చెప్పారు. ఈ బడ్జెట్లోనే అందుకు అవసరమైన నిధులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సీఎంతో పాటు ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.




# హెటిరో పార్థసారథికి విలువైన భూములు

## గతప్రభుత్వ కేటాయింపులను రద్దు చేసిన ప్రభుత్వం

## జీవో 140ని రద్దు చేస్తూ ఆదేశాలు

## గత హైకోర్టు సూచనల మేరకు నిర్ణయం

హైదరాబాద్,

హెటిరో అధినేత,బిఆర్ఎస్ ఎంపి పార్థసారథిరెడ్డికి సంబంధించిన సంస్థలకు కేటాయించిన భూములపై తెలంగాణ ప్రభుత్వం మంగళవారం సంచలన నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ ఎంపీ పార్థసారధి రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. హెటెరో సంస్థల అధిపతిగా ఉన్న ఆయనకు ఆస్పత్రి నిర్మాణానికి అంటూ పదిహేను ఎకరాల అత్యంత ఖరీదైన భూమిని 30 ఏళ్ల లీజుకు గత ప్రభుత్వం కేటాయించింది. ఈ లీజు ఒప్పందాన్ని రద్దు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానమేట్‌లో సాయిసింధూ ఫౌండేషన్‌కు 15 ఎకరాలు కేటాయింపు చేస్తూ విడుదల చేసిన జీవో 140ను నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం.. సాయి సింధు ఫౌండేషన్, క్యాన్సర్, ఇతర ప్రాణాంతక వ్యాధుల కోసం హాస్పిటల్ నిర్మాణం, లాభాపేక్ష లేకుండా 30 సంవత్సరాల కాలానికి లీజు ప్రాతిపదికన భూమి కేటాయించింది. సర్వే నంబర్ 41/14/2లోని భూమికి ఏడాదికి రూ. 1,47,743 లీజు మొత్తాన్ని సాయిసింధూ ఫౌండేషన్ చెల్లించేలా నిర్ణయించింది. హైటెక్‌సిటీకి కూతవేటు దూరంలో ఉన్న 15 ఎకరాల భూమిని గత సర్కారు తమ ఎంపీకి కారు చౌకగా కట్టబెట్టింది. రూ.4 వేల కోట్ల విలువైన భూమిని.. ఏడాదికి ఎకరానికి రూ.2 లక్షల చొప్పున.. మొత్తం రూ.30 లక్షలు చెల్లించేలా లీజుకు ఇచ్చింది. అంతేకాదు.. బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు పార్థసారథిరెడ్డి ట్రస్టీగా ఉన్న సాయిసింధు ఫౌండేషన్‌కు ఎన్నికలకు ముందు గోప్యంగా జారీ చేసిన జీవో ద్వారా ఈ భూమిని ధారాదత్తం చేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఇది రెండో సారి ఈ భూమి కేటాయించడం . అంతకు ముందు ఓ సారి కేటాయిస్తే హైకోర్టు రద్దు చేసింది. తెలంగాణ ప్రభుత్వం 2018లో 15 ఎకరాలు కేటాయించింది. క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం కోసం ఖానామెట్ లో భూమిని కేటాయిస్తూ జీవో జారీ చేసింది. అయితే, సాయి సింధు ఫౌండేషన్‌కి భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోని సవాల్ చేస్తూ రైట్ టు సొసైటీ సభ్యులు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. అయితే, ప్రభుత్వం నిర్ణయంపై కొంతమంది హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై విచారించిన కోర్టు జీవోను కొట్టివేసింది. భూకేటాయింపుల్లో ప్రభుత్వ విధివిధానాలకు అనుగుణంగా ఉండేలా పున:పరిశీలన చేయాలంటూ ప్రభుత్వానికి సూచించింది. అత్యంత ఖరీదైన ప్రాంతంలో ఇంత తక్కువకు అద్దెకు ఇవ్వడంపై కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ లెక్కన రాష్ట్ర ఖజానాకు దాదాపు రూ.5వేల 344 కోట్ల గండి పడుతుందని తెలిపింది. ఇంత ఖరీదైన భూమిని ఏకపక్షంగా ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం అనేక అనుమానాలకు తావిస్తోందని హైకోర్టు సీరియస్ అయ్యింది. హైకోర్టు రద్దు చేయడంతో.. ఎన్నికలకు ముందు మరోసారి సీక్రెట్‌గా భూమిని కేటాయించారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కోర్టు తీర్పును ఏమాత్రం పట్టించుకోలేదు. పార్థసారథిరెడ్డి ట్రస్టుకు లీజును కట్టబెట్టేందుకే మొగ్గుచూపింది. మరోమారు లీజు నిబంధనలను సవరించింది. 2023 సెప్టెంబరు 25న జీవో-140 ద్వారా సాయిసింధు ఫౌండేషన్‌కు విలువైన భూమిని కట్టబెడుతూ ఉత్తర్వులు జారీ చేసింది. నిజానికి ఏడాదికి రూ.50 కోట్ల మేర లీజు చెల్లించాలని, ప్రతి ఐదేళ్లకోసారి లీజుమొత్తాన్ని 10శాతం మేర పెంచాలని సర్కారు జారీ చేసిన నిబంధనలు చెబుతున్నా.. 'విచక్షణ అధికారం' పేరుతో బీఆర్ఎస్ సర్కారు ఏడాదికి ఎకరాకు రూ.2 లక్షల చొప్పున.. 15.4 ఎకరాలకు రూ.30 లక్షలు చెల్లించేలా లీజుకు ఇస్తున్నట్లు జీవో-140లో స్పష్టం చేసింది. ఇప్పుడీ భూమి కేటాయింపును రేవంత్ సర్కార్ రద్దు చేసింది.



# మైనార్టీలకు మీరు చేసిందేమిటి ?

## కెటిఆర్‌కు షబ్బీర్ అలీ ప్రశ్న

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మాజీ మంత్రి కేటీఆర్ మైనార్టీలపై దొంగ ప్రేమ ఒలకబోస్తున్నారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలను విస్మరించారని అన్నారు. 12 శాతం రిజర్వేషన్లకు అతీగతి లేదన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. 'మీరు అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు ఏం చేశారు? కామారెడ్డికి వచ్చి మీ అయ్య ఎందుకు పోటీ చేసిండు? ఒక్క అమాయకుణ్ణి ఓడగొట్టడానికి ఎన్ని ప్రయత్నాలు చేసిండ్రు' అంటూ విరుచుకుపడ్డారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు చేసిందేమి లేదన్నారు. తనకు కాంగ్రెస్ సర్కార్ సలహాదారులుగా నియమించిందన్నారు. ఎన్నికల్లో నిలబడ్డ మైనార్టీ నేతలు ఓడిపోయారని.. ఏం చేద్దాం మరి అని ప్రశ్నించారు. మైనార్టీలకు కాంగ్రెస్ అవకాశాలు ఇస్తుందన్నారు. ఇప్పటి వరకు వేసిన టీఎస్పీఎస్సీలో కావచ్చు, సుప్రీం కోర్టులో ఏజీగా మైనార్టీకి అవకాశం ఇచ్చిందన్నారు. రానున్న రోజుల్లో కూడా మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తదని స్పష్టం చేశారు. 'ముందు మీ అయ్యతో కామారెడ్డికి వచ్చి ఎందుకు పోటీ చేశాడో చెప్పించు' అంటూ కేటీఆర్‌పై షబ్బీర్ అలీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# ఇక నేరుగా ప్రజల్లోకి వెళతా

## 2న ఇంద్రవెల్లి సభతో ప్రారంభిస్తా

## పార్లమెంట్ ఎన్నికల్లో ఫలితాలు సాధించడమే లక్ష్యం

## సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ప్రజల్లోకి వెళ్లేందుకు 2వ తేదీ నుంచి సభలు నిర్వహిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 2వ తేదీన ఇంద్రవెల్లిలో సభ ఉందని... నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు ఇంకా 60 రోజులలో జరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు గాంధీభవన్‌లో సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ... ఇప్పటికే రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ వచ్చిందని.. తెలంగాణలో కూడా రాజ్యసభ ఎన్నికల జరుగుతున్నాయని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా ఇన్‌చార్జిలను నియమించినట్లు తెలిపారు. పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా సభలు నిర్వహించి ముందుకు పోవాలని కోరారు. అభ్యర్థుల ఎంపిక పూర్తిగా అధిష్ఠానం చూసుకుంటుందన్నారు. హైకమాండ్ తెలంగాణకు పరిశీలకులను నియమించిందని వివరించారు. హరీష్ చౌదరీ చైర్మన్‌గా కమిటీ పనులు చేస్తుందని స్పష్టం చేశారు. ఆ కమిటీ అభ్యర్థుల ఎంపిక చూసుకుంటుందని చెప్పారు. మనం కష్టపడి కాంగ్రెస్ విజయం సాధించే విధంగా కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# రాజ్యసభకు సత్నామ్ సింగ్ నామినేట్

## హర్షం వ్యక్తం చేసిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,

చండీఘడ్ యూనివర్శిటీ ఛాన్సలర్ సత్నామ్ సింగ్ సంధును రాజ్యసభ సభ్యుడిగా రాష్ట్రపతి నామినేట్ చేశారు. సత్నామ్ సింగ్‌ను రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ చేయడాన్ని స్వాగతిస్తున్నట్టుగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్ సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. సంధును రాజ్యసభకు నామినేట్ చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. సత్నామ్ సింగ్ ప్రఖ్యాత విద్యావేత్త, సామాజిక సేవకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అతను అట్టడుగు స్థాయి ప్రజలకు వివిధ మార్గాల్లో సేవ మార్గంలో ఉన్నారు.సత్నామ్ సింగ్ ఎప్పుడూ జాతీయ ఐక్యతను పెంపొందించారని, ఎన్నారైలతో కలిసి పని చేశారని ప్రధాని మోదీ అన్నారు. ఆయన రాజ్యసభకు నామినేట్ కావడం తాను శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే రాజ్యసభ కార్యకలాపాలు ఆయన అభిప్రాయాలతో సుసంపన్నం అవుతాయని విశ్వసిస్తున్నానని మోదీ అన్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా మహాత్మా గాంధీ 76వ వర్ధంతి వేడుకలు...

## జాతిపితకు నివాళులర్పించిన కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా...మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య జాతిపితకు నివాళులు సమర్పించారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించి అమరులైన అమరవీరుల స్మృత్యర్థం 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో మహనీయులు దేశం కోసం చేసిన త్యాగాలను భావితరాలకు





తెలియజేయడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, ఏవో రవీందర్, సీపీఓ ఇస్మాయిల్, డీఈఓ రాము, డీఐఈఓ శ్రీనివాస్, ఆర్డీఓ మురళీ కృష్ణ, డీడబ్ల్యూఓ జె. జయంతి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కలక్టరెట్ లో గాంధీ వర్ధంతి కి నివాళులు అర్పించిన కలెక్టర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

భరతమాత విముక్తి కోసం.. స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలను త్యాగం చేసిన త్యాగమూర్తుల జ్ఞాపకార్థం జాతిపిత గాంధీ వర్ధంతిని పురస్కరించుకునిఅమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అధికారులతో కలిసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఇతర అధికారులు.

## మహాత్మా గాంధీ కి నివాళులు అర్పించిన సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మహాత్మా గాంధీ వర్ధంతి ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయములో విధులు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది గాంధీజీ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రాగ్యానాయక్, సంజీవ్, సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు, ఆర్. ఐ లు, ఇన్స్ స్పెక్టర్లు పాల్గొన్నారు.

## గాంధీ మహాత్ముడి బోధనలే మార్గదర్శనీయం

### -ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు...

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గాంధీ మహాత్ముడి బోధనలే మార్గదర్శనీయమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక గాంధీ చౌక్ వద్ద గాంధి విగ్రహనికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతా గాంధీ మహా త్మున్ని ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన బాటలో నేటి యువత పయనించాలని ఆయన పిలుపునిచ్చారు.

## విద్యా కాసాయికరణను వ్యతిరేకిద్దాం..

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మతోన్మాద శక్తులపై సమరశీల స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహంతో బిజెపి అనుబంధ ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు పై ఆనాటి స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదాల్ల శరత్ పిలుపునిచ్చారు. స్థానిక వరంగల్ నగరంలోని తమ్మెర భవన్ లో కార్యాలయంలోఅఖిల భారత విద్యార్థి సమాఖ్య క్యాలెండర్ ఆవిష్కరించి వారు మాట్లాడుతూ. స్వాతంత్ర పోరాటంలో అగ్ర భాగాన నిలిచిన ఏకైక విద్యార్థి సంఘం అని ఆయన అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి విద్యను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పాలని చూస్తుందని ప్రభుత్వ విశ్వవిద్యాల యాలను నిర్వీర్యం చేసే అందుకే విదేశీ విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇచ్చిందని స్వదేశంలో కూడా ఆదాని అంబానీ టాటా లాంటి కార్పొరేట్ సంస్థలకు విశ్వవిద్యాలయాలు పెట్టుకునే ందుకు వెసులుబాటు కల్పించిందన్నారు. ఈ విధానాలు ప్రభుత్వ విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని విమర్శించారు. విద్యను కాషాయీకరణ వైపు తీసుకువెళుతూ శాస్త్రీయమైన ఆలోచనలను. శాస్త్రీయ విద్యను





దూరం చేసే అందుకే మత భావాల గల పాఠ్యాంశాలను జాతీయ నూతన విద్యా విధానం పేరుతోను తీసుకొస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యా వ్యతిరేక సంస్కరణను విధానాలకు వ్యతిరేకంగా చైతన్యం గల నాయకత్వంలో విద్యార్థులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మౌటం శివ కుమార్ ఖలీల్ సంతోష్ రాజు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యాక్స్ కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యం శిబిరం



**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:**

మ్యాక్స్ కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యం శిబిరాన్ని అడవిదేవులపల్లి గ్రామ పంచాయితీలో నిర్వహించా రు డాక్టర్ యం మౌనిక హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గంగరాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వి నయోగం చేసుకోవాలి అని ఈ వైద్య శిబిరం లో అన్ని రకాల ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరుగుతుందని అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోపగని హనుమంతు కాంగ్రెస్ మండల నాయకులు బండి నాగేశ్వరావు కలకొండ హరీష్ మల్లికార్జున పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి పథకం

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:**



అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని 3వ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు మరియు మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పరీక్షలకు వెళ్లినటువంటి గర్భిణీలకు ఆరోగ్యలక్ష్మి పథకం భోజనాలను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో 3సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది కావున ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రంలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు అలాగే ప్రతి మంగళవారం మన మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల పరిదిలోగల వివిధ గ్రామాల నుండి ఆరోగ్య పరీక్షలకు వెళ్లే గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య లక్ష్మి భోజనాలను అంగన్వాడీ కేంద్రాల నుండి సరఫరా చేసి వారికి అందించడం జరుగుతున్నది అని తెలిపారు అదేవిధంగా మండల వైద్యాధికారి డాక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉంటూ ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనివ్వాలి అంటే ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఐరన్ టాబ్లెట్ లతోపాటు ఆరోగ్యలక్ష్మి భోజనాలను తీసుకోవాలని వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పేర్ల లింగయ్య అంగన్వాడీ టీచర్స్ రమాదేవి శోభ మాధవి రేణుక హెల్పర్స్ మట్టమ్మ కళావతి గిరిజ మరియు గర్భిణీలు కిశోర బాలికలు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి వేడుకలు....

డిసిసి అధ్యక్షులు జనగామ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే : కొమ్మూరి





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కేంద్రంలో గాంధీ చౌక్ కృష్ణా కళామందిర్ చౌరస్తా వద్ద ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరు ప్రతాప్ రెడ్డి అనంతరం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి భారతీయుడి హృదయంలో స్వదేశీ, స్వభాష, స్వరాజ్ అనే స్ఫూర్తిని గాంధీ నింపారని, ఆయన ఆలోచనలు ప్రతి భారతీయుడిలో స్ఫూర్తిని నింపుతాయని అన్నారు. మహాత్ముడి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు, జనగామ పట్టణ, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ వార్డు అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కొండపాక అక్షిత ప్రతినిధి.**



కొండపాక మండల కేంద్రం లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గజ్జె జోగవ్వ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ %ాజ% సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ పరామర్శించారు. అనంతరం తన సోదరుడు కొమ్ము మల్లేశం సహకారంతో 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు ఎల్లవేళల అండగా ఉంటుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం మండల అధ్యక్షులు పర్శారాములు యాదవ్, మండల సీనియర్ నాయకులు వడ్లకొండ రవీందర్, వార్డ్ మెంబర్ జంజీరపు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడికి ఘన నివాళి : ఎంపీటీసీ మసూద్... .

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ఆలింపూర్ గ్రామంలో ఎంపీటీసీ మసూద్, గ్రామ సర్పంచ్ నరెడ్ల బాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం రావాలని శాంతియుత సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మంతపురి రాములు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్, ఎండి నజీర్, పెదపాటి కరుణాకర్ రెడ్డి, పరమేశ్వర్ పాకాల, కర్ణాకర్, దాసారం కిష్టయ్య, గ్రామ యువకులు, పెద్దలు, పాల్గొన్నారు.



## బిసి విద్యార్థుల పూర్తి ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలి

**వరంగల్, అక్షిత బ్యూరో**

తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న బీసీ ఈబీసీ విద్యార్థులకు ఎలాంటి ఆంక్షలు నిబంధన లేకుండా పూర్తి ఫీజులను ప్రభుత్వమే చెల్లించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ సెక్రటేరియట్ లో బుర్ర వెంకటేశంని కలిసి వినతి పత్రం అందజేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదివే బీసీ విద్యార్థులకు ర్యాంకుతో సంబంధం లేకుండా పూర్తిగా ప్రభుత్వమే ఫీజులు చెల్లించాలని విజ్ఞప్తి చేసినారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం బిసి విద్యార్థులకు చెల్లించే ఫీజులపై ఆంక్షలు పెట్టడం వల్ల బీసీ విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లినారు అలాగే పూలే విదేశీ విద్యాజ్యోతి పథకం కింద ప్రతి



సంవత్సరం 2000 మంది బీసీ విద్యార్థులను విదేశాలకు పంపించే విధంగా పథకంలో మార్పులు చేర్పులు చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బుర్ర వెంకటేశం మాట్లాడుతూ బీసీ సంక్షేమంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు పూర్తి ఫీజులు చెల్లించటానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలియజేసినారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన వరంగల్ ట్రాఫిక్ పోలీస్

**వరంగల్, అక్షిత బ్యూరో**

రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, ఐపీఎస్ ఆదేశాల మేరకు భోజరాజు,ఏసిపి సూచనల మేరకు గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ వరంగల్ ఆవరణలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ లో భాగంగా ఈ రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి డ్రైవింగ్ లైసెన్స్ లేని ద్వి చక్ర వాహనాలను సీజ్ చేసి, నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్ లను వేయించ డము జరిగినదనీ. ఈ సందర్భంగా పి. వెంకన్న, వరంగల్ ట్రాఫిక్ సి.ఐ మాట్లాడుతూ అన్ని రకాల వాహనదారులు తప్పకుండ లైసెన్స్ కలిగి



ఉండాలనియు, తమ వాహనాలకు సంభందిచిన డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని, వాహనాలపై పరిమితి కి మించి ప్రయాణిచారదని, తమ వాహనాల నెంబర్ ప్లేట్ ముందు మరియు వెనుకవైపు కలిగి ఉండాలని, ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి...డాక్టర్ మాధురి

**మునుగోడు,అక్షిత ప్రతినిధి:**

కుష్టి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని డాక్టర్ మాధురి మునుగోడు మండల కేంద్రంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతి ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ కుష్టి వ్యాధిని నివారణ చేసే విధంగా చర్యలు తీసుకొని ఆయురారోగ్యాలతో సుఖ శాంతులతో మండల ప్రజలు ఉండాలని ఆమె అన్నారు కుష్టు వ్యాధి గ్రహితులు తారాసపడితే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే విధంగా చర్యలు తీసుకొని వారికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్వైజర్ నిర్మల, వైద్య సిబ్బంది మంగి భాయ్, వెంకటేశ్వర్లు, అశోక చారి, 108 సిబ్బంది నల్లగంటి వరప్రసాద్ , చిలుముల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# ‘మరేటంతారు బాబూ ?’



”జన్మ ధన్యం అయిపోయిందనుకో! ఆ బాలరాముడి విగ్రహం దర్శించుకోవడం నిజంగా నా అదృష్టం. ఇహ అక్కడ ఏర్పాట్లూ, ఆ జన సందోహం-ఏమైనా అతగాడు కారణ జన్ముడయ్యా!” అంటూ పరవశించిపోతున్నాడు అప్పలాచారి. అతగాడిది అయోధ్య పర్యటనను తలుచుకుని వచ్చిన పారవశ్యమో లేక మా ఆవిడ ఫ్రెష్‌గా వేసిన ఫిల్టర్ నుండి దిగిన డికాషన్‌తో కలిపిన కాఫీ తాగినందువలన కలిగిన పారవశ్యమో నేను తేల్చుకోలేకపోతున్నాను.”అక్కడికి వెళ్ళలేకపోయామే అన్న దిగులు తప్ప మేం కూడా ఇక్కడ నుంచే టీవీల్లో అంతా చూస్తూనే వున్నాం అన్నగారూ! అంతా మోడీ గారి చలవే అనుకోండి” అంటూ తోడైంది నా సతీమణి.ఆ పక్కనే ఇస్త్రీకి తీసుకెళ్ళిన బట్టల లెక్కకి, తెచ్చిన బట్టల లెక్కకి సరి చూస్తున్నాడు మా అబ్బాయి. బట్టలు తెచ్చిన అప్పారావు అప్పలాచారి చెప్పినది తలాడిస్తూ వింటున్నాడు. తాను చెప్పేదాన్ని తలాడిస్తూ వినే శ్రోత దొరికితే అప్పలాచారి రెచ్చిపోతాడు. అందుకే నేను భయపడుతున్నాను. ఇంతలో ”బాబూ! అయితేటి? తవుఉరు అంతదూరం రాముడిని సూడ్డానికా ఎల్లారు ? మనూరి కోవెల్లో ఉన్నోరు రాముడు కాదంతారేటి ఐతే ?” అంటూ అప్పారావు సందేహం వెలిబుచ్చాడు.”ఓరి వెర్రివాడా ! అయోధ్యలో ఐదు వందల సంవత్సరాల తర్వాత మళ్ళా రాముడు తిరిగొచ్చాడోరు ! మరి వెళ్ళొద్దూ?” అన్నాడు ఆచారి. ”బాబూ! నాను మీలా సదూకున్నోడిని కాదు. అంచాత ఎర్రి మొర్రి పెశ్నలే నాకు వత్తాయి. తవుఉరు మరోలాగ అనుకోకండా మా అగ్గేనాన్ని మన్నించాల మరి.ఏటంతారు? అంచాత నా డౌటేటంటే మరి ఈ ఐదొందల ఏళ్ళూ ఆ రాముడు ఎక్కడికి పోనాడు? ఎందుకు పోనాడు? మనూర్లో ఎలిసిన రాములోరు, తమరు అంత దూరం ఎల్లి సూసొచ్చిన రాములోరు ఒక్కరేనా ? కాదా? మనూర్లో మొక్కితే రాములోరు నా మొక్కు తీర్సడా? ఆయనగోరు నా మొక్కు తీర్సాలంటే నాను అయోద్య దాకా ఎల్లి రావలసిందేనా? ఏటి? ఏటంతారు ?” అని చాలా వినయంగా, భక్తి పూర్వకంగా, పరవశంతో అడిగాడు అప్పారావు (ఫిల్టర్ కాఫీ తాగకపోయినా కూడా).అప్పలాచారి అప్పారావు సందేహాలను తీర్చడానికి ఉపక్రమించేడు. ” అసలు ఐదు వందల ఏళ్ళ క్రితం రాములవారి ఆలయాన్ని ఒక దుర్మార్గుడు, పరాయి మతస్తుడు %ా%” అంటూ ఆరంభించగానే నాకర్థమైపోయింది. అప్పలాచారిని అప్పుడు గనక ఆపకపోతే అతగాడు భోజనాలదాకా మా ఇంట్లోనే సెటిలైపోతాడు. అందుచేత ”ఇదిగో అప్పారావ్ ! నీకు వేరే ఇళ్ళల్లో ఇవ్వవలసిన ఇస్త్రీ బట్టలు లేవా ఏమిటి?” అని గుర్తు చేశాను.”అయ్ బాబోయ్ ! నేకపోవడమేటి బాబూ ! శానా ఉన్నాయి. కాపోతే ఆచారిగారి లాంటి గొప్పోరు ఎదుట బడితే మరి డౌట్లు అలా వొరసపెట్టి తరుముకుంటూ ఒచ్చేస్తాయి గదా ! నానైతే ఇప్పుడెల్తాగానీ ఆచారిగోరూ ! నాకు ఇంకా మరికొన్ని డౌట్లు ఉన్నాయండీ, సెప్పుకోమంటారా? ఇప్పుడు సెప్పేస్తాను. ఆనక తవఉరు మళ్లీ ఒచ్చినప్పుడు కనిపెట్టుకుని ఉండి గబుక్కున వొచ్చేస్తాను. అప్పుడు ఈ డౌట్లన్నీ తీరిసీయాల తవఉరు. ఏటంతారు ?” అన్నాడు.భక్తుడికి వరం ఇచ్చిన భగవంతుడి పోజు పెట్టి అప్పలాచారి ”అడుక్కో నీ డౌట్లు” అన్నాడు.”మరేమోనండీ, అల్లప్పుడెప్పుడో త్రేతాయుగం నాడు రాములోరు లవకుశులకి రాజ్యం వొప్పజెప్పి సరయూ నదిలో దిగి అవతారం సాలించీసినారని కోవెల్లో పూజారిగారు సెప్పినారు. అంతే గాదండోయ్! రాములోరు ఇష్ణువు అవతారం అని సెప్పినారు. ఇష్ణువు ఒకోకసారి ఒక్కో అవతారంలో బూమ్మీదకొచ్చి పాపాలు సేసినోల్లందరినీ సిచ్చించి మళ్ళీ ఎలిపోతారని కూడా సెప్పినారు. ఒకపాలి వొచ్చిన అవతారంలో మళ్ళీ రారని, ఈమారు గనక వొత్తే కలికి అవుతారంలో గుర్రం ఎక్కి కత్తొట్టుకుని వొచ్చి కసా బిసా పాపుల్ని ఏసేస్తారని కూడా సెప్పారండీ. మరి మా పూజారిగోరు సెప్పింది కరెట్టే అయితే ఇప్పుడు రాముడు మళ్ళీ రావడం అంతారేటండీ ? పూజారిగోరు తప్పా? తమరు సెప్పింది తప్పా? తెలక అడిగినాను బాబూ, మరేటనుకోకండి.” అప్పలాచారి ఏం చెప్పాలో తేల్చుకోకమునుపే ”బాబూ ! ఇంకో డౌటండి. మనూర్లో బూవుఉల్ని కబ్జా సేయిస్సి రీలెట్టేట్లో (అనగా రియల్ ఎస్టేట్ లో అని చదువరులు గమనించ ప్రార్ధన) కోట్ల లెక్కన అమ్మీసిన పాపాల బైరవుడు యీరయ్యగోరు అయోద్యలో గుడి కట్టడానికి ఏబై కోట్లంపినాడంట. పత్రికల్లో కూడా ఆ యిసయం అచ్చేసేరు. తవఉరు సూసివుంటార్లెండి. ఇంతకీ ఆ ఏబై కోట్లూ కర్సెట్టి గుడి కడితే అక్కడ రాములోరు ఉండడానికి ఒప్పుకుంతారా బాబూ ?””ఆగండాగండి బాబూ ! ఇంకొక్క డౌటుంది మరి. ఈ మద్దెన డిల్లీలో పార్లమెంటుకి కొత్త బిల్డింగు శానా గొప్పగా కట్టినారంట కదండీ బావూఉ మరా బిల్డింగుని వోపెనింగు సేయించడానికి మన దేశానికే పెద్ద దిక్కు, మన రాష్ట్రపతిగోరు, ఆ యమ్మగోరి ..” అని పేరు కోసం అప్పారావు తడుముకుంటూంటే మా అబ్బాయి ”ద్రౌపది ముర్ము” అని అందించాడు.”మా బాబే !” అని మురిపెంగా మా వాడిని మెచ్చుకుని అప్పారావు కొనసాగించేడు. ”అదేనండి , ఆ యమ్మగోరిని పిలవలేదెందుకని అడిగితే ఆ యమ్మ బరత ఇప్పుడు లేరు గదా. యితంతువులు పేరంబించకూడదు కదా అని ఊల్లో తమబోటి పెద్దలు సెప్పేరండి మరి. అటువంటప్పుడు రాములోరి గుడిని మోడీగోరు పేరంబించడం ఏటని అదేదో పేద్ద మటం పెద్ద గోరు..(పూరీ శంకరాచార్య అని మళ్ళీ మావాడు అందించేడు) అడిగినారట గదా. మరి ఆ మటం పెద్ద రైటా ? మోడీ గోరిసేత గుడిని పేరంబం సేయించిన పెద్దలు రైటా? నాకైతే ఏటీ బోదపడకండా ఉన్నాది.”రాములోరంటే నాకు శేనా ఇష్టం. ఆయనగోరికి దేశం నిండా ఎక్కడ బడితే అక్కడ గుళ్ళు ఉన్నాయి. మరి బద్రాశెలంలో గుడి కట్టినదానికి అయిన కరుసంతా ఆ రాములోరే సొయంగా తెచ్చి ఆ తానీషాకి దరిశెనం ఇచ్చి మరీ సెల్లుబాటు సేసేరు. అంత లెక్కైన దేవుడు మరి అలాంటి రాములోరికి మళ్ళీ ఇప్పుడు ఇంకో గుడి కట్టడం ఏంటో, అందుకోసం శేనామంది తాలూకు నెత్తురు పారడం ఏంటో, అరదం కావడం లేదు బాబూ.””మాబోటోల్లు తిండికి లేకుండా ఇబ్బందులు పడుతూంటే ఆ సంగతి వొదిలేసి కోట్లకి కోట్లు కరుసెట్టి లచ్చ గుడులున్న తనకి మళ్లీ ఇంకో గుడి కట్టమని గాని రాములోరు ఎవురికైనా సెప్పినాడా ? ఏటి అవుతోందో ఏటీ బోద పడడం లేదు బాబూ.””ఈ పాలొచ్చినప్పుడు ఈ డౌట్లన్నీ తమ రే నాకు సక్కగా యిప్పి సెప్పాల మరి.

# ఒరిగిన విద్యుత్ స్తంభాలు వేలాడుతున్న తీగలు

## పొంచి ఉన్నప్రమాదం, పట్టించుకోని అధికారులు

## ఆందోళన చెందుతున్న రైతులు

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

ఒరిగిన విద్యుత్ స్తంభాలు, చేతికిఅందేలాకిందికివేలాడుతున్నవిద్యుత్ తీగల ప్రమాదాలకు నిలయంగామారాయి.ఎప్పుడు ఏస్తంభంకిందపడి ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని రైతులుఆందోళనచెందుతున్నారు. అక్కడి రైతులు పలుమార్లు సంబంధిత లైన్ మెన్,అధికారులదృష్టికి తీసుకెళ్లినా నిమ్మకు నీరేత్తినట్లువ్యవహాస్తూఅటువైపు కన్నెత్తి కూడ చూడకపోగా పైగా అడిగిన రైతులను మోటర్ కనెక్షన్ కట్ చేస్తాను అనిబెదిరింపులకుపాల్పడుతున్నాడని ఉమ్మడి వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామ రెవెన్యూ పరిధిలోని పాములపాడు గ్రామానికి చెందిన రైతులు ఆవేదన చెందుతున్నారు. పాములపాడు వెళ్లేమార్గంలోవ్యవసాయ పంట భూములలో ఉన్నస్తంభాలు కూలిపోవటానికి సిద్ధంగా ఉన్న అధికారులు కన్నెత్తి చూడటం లేదని, విద్యుత్ స్తంభాలు పూర్తిగా ఒరిగిపోవటంతో తీగలు చేతికి అందేలా వేలాడుతున్నాయని రైతులుఆందోళన చెందుతున్నారు.ప్రస్తుతం రైతులు వేసంగి పంటలు వేసిన నేపథ్యంలో మందులుఅనేకసార్లు పిచికారి చేస్తూఉంటారు ఈసమయంలో వేలాడుతున్న తీగలు తగిలి ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికైనా విద్యుత్ ఉన్నత అధికారులు స్పందించి విధులపట్ల నిర్లక్ష్యంవహిస్తున్న లైన్ మెన్ అధికారులపై చర్యలు చేపట్టి ఒరిగినస్తంభాలను,వేలాడుతున్న తీగలను సరిచేయాలని రైతులు కోరుతున్నారు.



# ఆయిల్ చోరీ నిందితుల అరెస్ట్







**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో పొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లలో కాపర్ వైరు, ట్రాన్స్ఫార్మర్ ఆయిల్ చోరీకి పాల్పడిన ఆరుగురిని అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డీఎస్పి పి. వెంకటగిరి తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెడు వ్యాసనాలకు బానిసలైన నిడమనూరు మండలం ముప్పారం గ్రామానికి చెందిన ఆరుగురు యువకులు సంపాదించే సులువైన మార్గాన్ని ఆలోచించి యూట్యూబ్ ద్వారా ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్, ఆయిల్ తీయడం ఎలా అని తెలుసుకున్నారని తెలిపారు. బాగా అర్ధం చేసుకున్న తర్వాత రాత్రి వెల్ల మోటార్ సైకిల్స్ పై తిరుగుతూ జనం లేని ప్రదేశాల్లో పొలాలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల్ లను పగుల గొట్టి వాటిలో నుండి కాపర్ వైర్, ఆయిల్ తీసి భద్ర పరచి డబ్బులు అవసరం ఉన్నప్పుడు అమ్ముకుంటున్నారని తెలిపారు. మిర్యాలగూడలో 2దొంగ తనాలు, వేములపల్లిలో 2, త్రిపురారంలో 2, ఖమ్మం జిల్లా నెలకొండపల్లిలో 1 కాపర్ వైర్, ఆయిల్ దొంగలించారని తెలిపారు. ఇలా దొంగలించిన సొత్తును విక్రయించేందుకు ముప్పారం నుండి రెండు బస్తాలలో కాపర్ వైర్ తీసుకొని మిర్యాలగూడలోని స్క్రాప్ దుకాణానికి వస్తుండగా హనుమాన్ పేట్ ఫ్లై ఓవర్ వద్ద వెహికిల్ చెకింగ్ చేస్తున్న పోలీసులను చూసి పారి పోతుండగా వెంటనే వారిని పట్టుకుని వారి వద్ద ఉన్న కాపర్ వైరును స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. సుమారు 305 కిలోల కాపర్ వైర్, 3బైకులు, ఒక స్మార్ట్ ఫోన్, 2కీ పాడ్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నామన్నారు. నిందితులు కుంచం కోటేష్, రూపాణి గోపి, రూపానీ అలియాస్ కుపానీ నాగయ్య, వరికుప్పల శీను, ఒరుసు నాగరాజు, కుంచం విజయ్ లను అరెస్టు చేసి స్థానిక జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చామని తెలిపారు. కేసును చేదించడంలో కృషి చేసిన ఇన్స్పెక్టర్ ఎ. నర్సింహారావు, ఎస్ఐలు ఎస్. కృష్ణయ్య, బి. రాంబాబు, విజయ్ కుమార్, వీరశేఖర్, హెడ్ కాన్స్టేబుల్ పి. వెంకటేశ్వర్లు,కాన్స్టేబుల్స్ రవి, కె. నరేష్ కుమార్, ఎండి. అక్బర్, రామకృష్ణలను జిల్లా ఎస్పీ చందన దీప్తి అభినందించారని తెలిపారు. వీరికి రివార్డుల కోసం సిఫార్సు చేస్తామన్నారు.

# సాగర్ ప్రాజెక్ట్ ఎదుట ధర్నా ... విజయవంతం చేయాలి



**వేములపల్లి, అక్షితప్రతినిధి :**

తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ఈ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి,రైతు సంఘం మండల కార్యదర్శి పాల్వాయి రాంరెడ్డి లు అన్నారు. సోమవారం సాగర్ ఎడమ కాలువకు విడుదలచేసిన నీరు ఒకఖమ్మంజిల్లా కే అని ఆ జిల్లా మంత్రులు ఆ జిల్లాలో ఉన్న పాలేరు రిజర్వాయర్ కోసం తాగునీటికోసం అని నీటిని విడుదల చేశారు తప్ప ఉమ్మడి జిల్లాలోఉన్నటువంటిచెరువులు, కుంటలు,నింపుదామననే ఆలోచనను ప్రభుత్వపెద్దలకు లేకపోవడంఅన్యాయమన్నారు. ఖమ్మం జిల్లాకు నీరు విడుదల చేస్తుంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు ఇక్కడ ఉన్న రైతాంగాన్ని పట్టించుకోనే పరిస్థితి కనిపించడం లేదన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గం వేములపల్లి మండలంలో సాగర్ ఎడమ కాలువ కింద రైతులు బోరుబావుల సహాయంతో సాగుచేసిన పంట పొలాలు పొట్ట దశలో ఉన్నాయని భూగర్భ జలాలు తగ్గిపోవడంతో బోర్లుపోసే పరిస్థితి లేదుకాబట్టి వేములపల్లి మండల పరిధిలోని ఎడమ కాలువ పరిధిలో ఉన్న చెరువులు కుంటలను నింపి రైతుల పంట పొలాలను కాపాడాలని కోరారు. నాగార్జునసాగర్ ఎడమకాల పరిధిలో ఉన్న రైతాంగానికి నీటిని విడుదల చేయని పక్షంలో ఫిబ్రవరి రెండున నాగార్జునసాగర్ ఎస్ఈ కార్యాలయం ముట్టడి చేయడానికి మండల పరిధిలోని రైతులు స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్,మండల కన్వీనర్ కోడిరెక్క వెంకన్న ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బండి శేషారెడ్డి చిత్రపటానికి నివాళ్ళర్పించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ





**వేములపల్లి, అక్షిత ప్రతినిధి:**

మండల కేంద్రానికి చెందిన బండి శేషారెడ్డి ప్రథమవర్ధంతి సందర్భంగా సోమవారం నిర్వ హించినకార్యక్రమంలోమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేషారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బండి మహేందర్ రెడ్డి, బండి యాదగిరి రెడ్డి,బండి శంకర్ రెడ్డిలతో పాటు స్థానిక కాంగ్రెస్, బిఆర్ ఎస్ పార్టీలనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక కోసం కర్నాటక పట్టు

## ఇక్కడి నుంచి పోటీ చేయించాలనే ఒత్తిడి

## తెలంగాణలో సోనియా కోసం ఎదురుచూపు

**బెంగళూరు,**

త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ప్రియాంక గాంధీ రాష్ట్రం నుంచి పోటీ చేస్తారని గత రెండురోజులుగా చర్చ జరుగుతోంది. ఢిల్లీ నుంచి బెంగళూరు దాకా ఇదే హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే తెలంగాణ నుంచి సోనియాను పోటీ చేయించాలన్న చర్చ సాగుతోంది. లేదా ఆమెను రాజ్యసభకు పంపాలని అనుకుంటున్నారు. కర్నాటక, తెలంగాణల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడడంతో అగ్రనేతలను తమ రాష్ట్రాల్లో పోటీ చేయించాలన్న పోటీ పెరుగుతోంది. రాహుల్ ఎలాగూ తిరిగి వయనాడ్ నుంచి పోటీ చేస్తారని ప్రకటించారు. ఈ రెండు రాష్ట్రాలకు గాంధీ కుటుంబంతో దశాబ్దాలుగా ప్రత్యేక సంబంధాలు ఉన్నాయి. ఇందిరాగాంధీకి రాజకీయంగా పునర్జన్మ ఇక్కడి నుంచే సాధ్యమైంది. చిక్కమగళూరు నుంచి ఇందిరాగాంధీ విజయం సాధించగా 1999లో సోనియాగాంధీ బళ్లారి నుంచి పోటీ చేసి విజయం నమోదు చేశారు. మెదక్ నుంచి కూడా ఇందిర పోటీచేసి విజయం సాధించారు. అదే తరహాలోనే ప్రియాంకగాంధీని కూడా రాష్ట్రం నుంచి పోటీ చేయించాలని అధిష్టానం ఆలోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రియాంకగాంధీ పోటీపై రెండు వారాలలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.ఈ క్రమంలో ప్రియాంక, సోనియాల కోసం ఈ రెండు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. ప్రియాంకగాంధీని కర్నాటక రాష్ట్రం నుంచి పోటీ చేయించడం ద్వారా ఎక్కువ స్థానాల్లో విజయం సాధించవచ్చునని రాష్ట్ర పార్టీ నేతలు ఆలోచనగా ఉన్నట్లు సమాచారం. అందుకే సురక్షితమైన నియోజకవర్గాన్ని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర నేతలకు సమాచారం లేకుండానే ఢిల్లీ ముఖ్యుల పర్యవేక్షణలోని బృందాలు కొప్పళ నియోజకవర్గంలో సర్వే జరిపినట్లు తెలిసింది. ప్రియాంకగాంధీని తెలంగాణ నుంచి కూడా పోటీ చేయించాలనే డిమాండ్ ఉంది. ప్రస్తుతం దక్షిణాదిన రెండు రాష్ట్రాల్లో పటిష్టమైన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నందున ఇక్కడి నుంచే పోటీ చేయించాలని తద్వారా ఇక్కడ ఎక్కువ ఎంపీ స్థానాలు కైవసం చేసుకోవాలని పార్టీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా ప్రియాంకగాంధీని ఆహ్వానిస్తున్నారు. రాష్ట్రానికి చెందిన ముఖ్యనేతలకు సమగ్ర సమాచారం లేక పోవడంతో ఈ ప్రచారంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయడం లేదు. బీజేపీకి చెందిన కొప్పళ లోక్‌సభ సభ్యుడు కరడి సంగణ్ణకు సొంతపార్టీలోనే తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అతడికి కాకుండా మరెవరికైనా టికెట్ ఇవ్వాలని బహిరంగంగానే నియోజకవర్గానికి చెందిన ముఖ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవలే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్రను కలిసిన స్థానిక ముఖ్యులు మరోసారి సంగణ్ణకు టికెట్ ఇస్తే సహకరించేది లేదని తేల్చి చెప్పినట్లు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటం, పైగా ఎన్నికలకు ముందు ప్రకటించిన ఐదు గ్యారెంటీలు అమలుచేస్తుండటంతో లోక్‌సభ ఎన్నికలలోను గెలుపు సునాయాసమని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. కొప్పళ పరిధిలో 8 శాసనసభ నియోజకవర్గాలు ఉండగా ఆరుచోట్ల కాంగ్రెస్ విజయం సాధించగా ఒక స్థానంలో గాలి జనార్ధనరెడ్డి మరోస్థానంలో బీజేపీ విజయం సాధించాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎక్కువ ఉన్నందున విజయం సాధ్యమనే అంచనాలతోనే ప్రియాంకగాంధీని ఆహ్వానిస్తున్నట్లు సమాచారం.

# అగ్రరాజ్యాల అత్యాశతోనే యుద్ధాలు

**వర్ధమాన దేశాల వనరులు కొల్లగొట్టేందుకు పోటీ పడుతుంటాయి సామ్రాజ్యవాద దేశాలు! తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్టు, పెట్టుబడిదారీ దేశాలు ముదిరి సామ్రాజ్యవాద దేశాలుగా విస్తరిస్తాయి. అవి ఆయా దేశాల్లో తమ అనుకూల ప్రభుత్వాలను బలపరుస్తూ, అడ్డం తిరిగిన వాటిని కూల్చేస్తుంటాయి. ఈ విద్యలో ప్రపంచాగ్ర రాజ్యంగా ఆరితేరింది అమెరికా!'ప్రజాస్వామ్యం-స్వేచ్ఛ-పౌరహక్కులను, పవిత్ర ఆశయాలు'గా తన రాజ్యాంగంలో పొందుపరుచుకున్న అమెరికా, కారుచౌకగా చమురును కొల్లగొట్టేందుకు అరబ్బు దేశాల్లో మాత్రం తన చెప్పుచేతల్లో ఉండే నియంతలను ప్రోత్సహిస్తూ, అక్కడి ప్రజాస్వామ్య ఉద్యమాల అణచివేతకు తోడ్పడుతుంది. తాను పెంచి పోషించిన నియంతలు, ఉగ్రవాదులైనా సరే, తమకు అడ్డం తిరిగినప్పుడు తన మీడియా ద్వారా వాళ్లను భయానక నియంతలుగా, లోకకంటకులుగా డప్పు వేయించి మరీ హతమార్చుతుంది అమెరికా.**

ఉదాహరణకు గతంలో అఫ్గానిస్థాన్ నుంచి రష్యాను వెళ్లగొట్టేందుకు బిన్‌లాడెన్ నేతృత్వంలోని అల్‌ఖైదాను పోషించిన అమెరికా, అది బూమరాంగై ట్విన్ టవర్స్‌ను కూల్చాక, వేటాడి మరీ బిన్‌లాడెన్‌ను హతమార్చింది. అలాగే ఆయా దేశాల్లో తనకు వ్యతిరేకంగా వ్యవహరించే ప్రభుత్వాలను కూల్చటానికైనా, సదరు నేతలను హతమార్చటానికైనా వెనుకాడదు. అందుకు తనను అడ్డుకునే ఐరాస తీర్మానాలనైనా, మెజారిటీ దేశాల అభ్యంతరాలనైనా, అంతర్జాతీయ న్యాయస్థానాల తీర్పులనైనా, తన వీటో పవర్‌తో అడ్డుకుంటుంది. అందుకు అనేక ఉదాహరణలున్నాయి. అయినా సరే, తన చమురు దోపిడీని అడ్డుకుంటున్న ఇరాక్ నేత సద్దాం హుస్సేన్‌ను, లిబియా నేత గడాఫీని కిరాతకంగా హతమార్చింది అగ్రరాజ్యం. క్యూబా నేత ఫిడెల్ క్యాస్ట్రో తదితర నేతలపై పలుమార్లు హత్యాయత్నం చేయించింది.ప్రపంచ చమురు నిక్షేపాల్లో 66 శాతం మధ్యధరా ప్రాంతంలోనే ఉన్నాయి. పాలస్తీనాతో



సహా అక్కడున్నవన్నీ అరబ్ దేశాలే. రెండో ప్రపంచ యుద్ధంలో హిట్లర్ మారణకాండ, ఐరోపా దేశాల దాడులతో తల్లడిల్లిన యూదులు తమ పూర్వీకుల నివాసమంటూ పాలస్తీనాకు చేరి, అరబ్బుల ఆశ్రయాన్ని పొందారు. బ్రిటన్ సహకారంతో పాలస్తీనాలోనే ఒక పక్కన యూదు రాజ్యాన్ని (ఇజ్రాయెల్) నెలకొల్పుకొన్నారు. క్రమంగా ఐరాస పరిధిలోని జెరూసలేంతో సహా 78 శాతం పాలస్తీనాను దురాక్రమించింది ఇజ్రాయెల్.హమాస్ ఉగ్రవాదులను హతమార్చడమే మా లక్ష్యమంటూ, గాజాపై నిర్విరామంగా బాంబుల వర్షం కురిపిస్తున్నది ఇజ్రాయెల్. నాడు హిట్లర్ మారణకాండకు బలైన యూదుల వారసులు.. నేడు అంతకన్నా కిరాతకంగా అరబ్బులను హతమార్చడం శోచనీయం. ఇప్పటికే అక్కడ 25 వేల మంది చనిపోగా,65 వేల మందికిపైగా క్షతగాత్రులయ్యారు.ఇజ్రాయెల్ మారణకాండను ఐరాసలో అమెరికా, 40కి పైగా దాని మిత్రదేశాలు సమర్థించినా, 153 దేశాలు తీవ్రంగా ఖండించాయి. అంతర్జాతీయ న్యాయస్థానాన్ని దక్షిణాఫ్రికా ఆశ్రయించడం గమనార్హం. ఉగ్రవాదుల నిర్మూలన కోసమే ఇజ్రాయెల్‌కు అండగా నిలుస్తున్నామంటూ సమర్థించుకుంటున్న అమెరికా.. 1990ల్లోనే 'టెర్రరిస్టు స్టేట్'గా ఐరాస ప్రకటించిన ఇజ్రాయెల్‌కు ఆర్థిక, ఆయుధ సహాయం ఎందుకు చేస్తున్నది?హమాస్ ఉగ్రవాదులను హతమార్చటానికే మా దాడులు అని అంటున్నా, గాజా, వెస్ట్‌బ్యాంక్‌లలోని అరబ్బులను హతమార్చి, వెళ్లగొట్టి, పాలస్తీనాను సంపూర్ణ యూదు రాజ్యంగా మార్చాలన్నదే ఇజ్రాయెల్ ఆంతర్యం. ఐరాస, అంతర్జాతీయ న్యాయస్థానాలు సైతం అసహాయులుగా మారిన నేపథ్యంలో, తలుపులన్నీ మూసి కొట్టబోతే పిల్లే, పులిలా తిరగబడిన విధంగా పాలస్తీనా విముక్తి కోసం తిరగబడ్డ గెరిల్లా యోధుల బృందమే హమాస్. అటువంటి హమాస్ మిలిటెంట్లు 5 వేల మందిని బంధించి చిత్రహింసలకు గురిచేస్తున్నది ఇజ్రాయెల్. వాళ్లను విడిపించుకునే లక్ష్యంతోనే 253 మంది ఇజ్రాయెల్ వాసులను బందీలుగా గాజాకు తీసుకెళ్లింది. 'మా మిలిటెంట్లను వదలండి, మీ వాళ్లను వదిలిపెడతాం' అని షరతు పెట్టింది హమాస్.ఇప్పటిదాకా ఇది పాలస్తీనా సమస్య కదా, మనకెందుకనుకున్న తక్కిన అరబ్ దేశాలకూ జ్ఞానోదయమవుతున్నట్టు సంకేతాలు వస్తున్నాయి. ఇజ్రాయెల్ మారణకాండకు తాళలేక.. గాజా, వెస్ట్‌బ్యాంక్‌లోని అరబ్బులు కూడా తమ దేశాలను ఆశ్రయిస్తే, అది తమకు మరింత భారమవుతుందని అరబ్ దేశాలు ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది. అందుకే ఎర్రసముద్రం గుండా వెళ్లే అమెరికా, దాని మిత్రదేశాల రవాణా నౌకలపై హౌతీలు దాడి చేయగా, ఇజ్రాయెల్‌పై లెబనాన్‌కు చెందిన హిజ్బుల్లా నేరుగా దాడులకు దిగింది. జాతి వైరానికి స్వస్తిపలికి సౌదీ, ఇరాన్ సత్సంబంధాలను నెలకొల్పుకొన్నాయి. ఇరాన్ కూడా ఇజ్రాయెల్ నిఘా కేంద్రాలపై దాడులు చేసింది. ప్రతిగా అమెరికా, బ్రిటన్ దేశాలు హౌతీలపై దాడికి దిగాయి. ఈ పరిస్థితులు మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తాయా? అన్న భయాన్ని కలిగిస్తున్నాయి.యుద్ధాలకైనా, ఉగ్రవాదులకైనా బీజం పడేది అగ్రరాజ్యాల అత్యాశ, అణచివేత ధోరణుల వల్లనేనని స్పష్టమవుతున్నది. 'నిరంతర అణచివేత బాధితుల్లో తెగింపునకు బీజం వేస్తుంది. రోజూ చస్తూ బతకటం కన్నా, బతకటం కోసం చద్దాం అన్న తెగింపు బాధిత హృదయాల్లో జ్వలిస్తే తద్వారా జరిగే దారుణాలను ఊహించలేం, నిరోధించలేం' అన్నారు దార్శనిక నేత కెన్నడీ. అది అక్షర సత్యమనటానికి నిదర్శనాలివే. ప్రపంచంలోకెల్లా మిక్కిలి సమర్థవంతమైన నిఘా వ్యవస్థను కలిగిన అమెరికా, నాడు ట్విన్ టవర్స్‌పై అల్‌ఖైదా దాడి చేస్తుందని ఊహించిందా? నిరోధించగలిగిందా? అలాగే రూ.కోట్ల వ్యయంతో నిర్మించిన క్షిపణి నిరోధక ఐరన్‌డోమ్‌ను నిఘా వర్గాలను కలిగిన ఇజ్రాయెల్.. తమ దేశంపై హమాస్ మెరుపు దాడికి దిగుతుందని ఊహించగలిగిందా? నిరోధించగలిగిందా?అగ్రరాజ్యాధి నేతలతో సహా ప్రపంచ దేశాధినేతలంతా ఆలోచించాల్సింది యుద్ధాల గురించి కాదు, తక్షణం పాలస్తీనాకు విముక్తి కలిగించే దిశగా ఆలోచించాలి. ఆర్థిక అసమానతలను తగ్గించి, ప్రజలందరికీ కూడు, గూడు, విద్య, వైద్యాలకు భరోసా కల్పించే విధంగా ఆలోచించాలి. ఆచరించాలి. తద్వారానే ప్రపంచ శాంతి వర్ధిల్లుతుంది. ప్రపంచాధినేతలారా ఇదే, ఇదే, ఇదే సార్వత్రిక సత్యం. సర్వేజనా సుఖినో భవంతు, విశ్వశాంతిర్భవేత్!

# ఫెడరలిజం లేనిదే ప్రజాస్వామ్యం లేదు

**రాజ్య వ్యవస్థల నిర్మాణం, సుస్థిరత, వికాసం అనే మూడింటికి కూడా క్రీస్తు పూర్వ కాలం నుంచీ ఫెడరలిస్టు దృక్పథమే దోహదం చేసింది తప్ప కేంద్రీకృత దృక్పథాలు కావన్నది ప్రపంచ చరిత్రలు చూసినవారికి తెలిసిన విషయమే. ఈ అవగాహనతోనే భారతదేశ మహా వైవిధ్యతకు అనుగుణంగా మనం ఒక గొప్ప రాజ్యాంగాన్ని రాసుకున్న తర్వాత, మొదట కాంగ్రెస్ పార్టీ అందుకు విరుద్ధమైన దారిలో నడిచి, తన క్షీణతకు దానిని కూడా ఒక ముఖ్య కారణం చేసుకుంది.తర్వాత బీజేపీ ఈ అనుభవం నుంచి పాఠాలు నేర్చుకునే బదులు అదే మార్గాన్ని అనుసరిస్తున్నది. ఇటువంటి వారెవరికైనా చివరకు ఈ సువిశాల దేశపు వైవిధ్యతలే భంగపాట్లకు గురిచేస్తాయి. ఈ వైవిధ్యతల గుర్తింపు, గౌరవం ఒక స్థాయిలో దేశ ఐక్యతకే**

అనర్థాలేమిటి? అనేది మనకు అర్థం కాదు. సందర్భం కోసం ఇక్కడ క్లుప్తంగా చెప్పుకోవడం తప్ప అవి అందరికీ తెలిసినవే. భారతదేశం సహా ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో చిన్నచిన్న రాజ్యాలు ఏర్పడి అవి విస్తరించజూసినప్పుడు ఇతర చిన్నరాజ్యాలు, తెగలు, జనపదాలతో ఘర్షణలు తలెత్తాయి. అవి ఘర్షించింది స్వయం పాలన, భాషా, సంస్కృతులు, హక్కులు, వైవిధ్యాల పరిరక్షణ, గౌరవాల కోసం.ఆ క్రమంలో కొన్ని గెలిచి తమ స్వతంత్రతను నిలబెట్టుకోవడం, కొన్నిటితో ఇచ్చిపుచ్చుకునే ఒప్పందాల వంటివి జరగటం, వాటిని గౌరవించటం, లేదా ఉల్లంఘనలు, తిరిగి ఘర్షణలు అనే క్రమం వందల సంవత్సరాల పాటు సాగుతూనేపోయింది. ఫెడరలిస్టు దృక్పథపు అవసరం, పుట్టుక, పరిణామాలు, ఆ ఏర్పాట్లను గౌరవించటం వల్ల కలిగే ఉపయోగాలు, ఉల్లంఘనలతో ప్రమాదాలు అనేవి అన్నీ కూడా మనం ఈ పరిణామాల చరిత్రలో చూడవచ్చు. ఇదే విధమైన పరిణామాలు క్రీస్తు అనంతర కాలంలో, మధ్య యుగాల్లో, చివరకు బ్రిటిష్ వలస పాలనా కాలంలోనూ హెచ్చుతగ్గులతో కొనసాగుతూనే వచ్చాయి.

పైన చెప్పుకొన్నట్టు కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపన, తర్వాత భారత రాజ్యాంగ రచన సైతం ఇందుకు అనుగుణంగానే జరిగినప్పుడు, ఈ పరిస్థితులకు తగినట్టే భౌగోళిక స్థితిగతులను, ప్రాంతీయ భాషా సంస్కృతులను, ఉపజాతులను గుర్తిస్తూ భాషా ప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటు చేసుకున్నప్పుడు, ప్రాంతీయ ఆర్థిక, రాజకీయ శక్తులకు అనేక స్వీయాధికారాలు లభించినప్పుడు, మొదట కాంగ్రెస్ పార్టీ, తర్వాత బీజేపీ అందుకు విరుద్ధంగా వ్యవహరించటం ఎందుకన్నది ప్రశ్న.ఒకవైపు వేల సంవత్సరాల చరిత్రకు, మరోవైపు స్వాతంత్ర్యోద్యమ

పెరగటం లాల్‌బహదూర్ శాస్త్రి హయాంలోనే నెమ్మదిగా మొదలవగా ఇందిరాగాంధీ కాలంలో బాగా ఎక్కువైంది. వారందరికీ ఆమె ప్రోత్సాహం లభించసాగింది. ఆ విధంగా రాజకీయ, కేంద్రీకరణలు ప్రాంతీయ రాజకీయ వర్గాలకు, ఆర్థిక వర్గాలకు కూడా సమస్యలు సృష్టించసాగాయి. ఈ స్థితి ఫెడరలిజంపై ఒత్తిళ్లకు దారితీయగా ప్రాంతీయ రాజకీయ, ఆర్థిక శక్తుల ద్వారా అనేక ప్రాంతీయ పార్టీలు పుట్టుకొచ్చాయి. స్వయంగా కాంగ్రెస్ పార్టీలోనూ చీలికలు ఏర్పడ్డాయి. అందుకు తగినట్టు అభివృద్ధి, అంతర్గత వలసల స్థితి, రకరకాల అశాంతులు, ఘర్షణలు ఎడతెరపి లేని పరిస్థితిగా మారాయి.వీటి మధ్య రాష్ట్రాల రాజకీయ, ఆర్థిక, పరిపాలనా సంబంధ ఫెడరల్ హక్కులకు విఘాతం కల్పిస్తూ అన్నింటిని కేంద్రీకృతం చేస్తూపోయే ధోరణి వల్ల కాంగ్రెస్ వరుసగా అనేక రాష్ట్రాల్లో ఓడిపోతూ ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావటం మొదలైంది.ఇందిర తర్వాతనైనా ఆ పార్టీ నాయకత్వం తమ తప్పులను గ్రహించి సరిదిద్దుకోక, అదే కేంద్రీకృత ధోరణిని మరింతగా కొనసాగించింది. ఈ కారణాల వల్ల రాష్ట్రాల్లోనే గాక కేంద్రంలో సైతం అధికారం కోల్పోవటానికి ఇందిర కాలంలోనే 1977లో ఆరంభం జరుగగా, ఆ తర్వాత అదొక రంగులరాట్నపు ధోరణిగా మారింది. అయినప్పటికీ చింత చచ్చినా పులుపుచావలేదనట్టు, 2004లో అధికారానికి వచ్చిన అహంకారంతో, తనకు అధికారం కోసం సహకరించిన యూపీఏ పార్టీలనే బలహీనపరచేందుకు, కబళించేందుకు ప్రయత్నించింది. వారికి కావాల్సింది కేంద్రీకృత అధికారం.అందువల్లనే ఈ రోజున 2024 ఎన్నికలు సమీపిస్తుండగా ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ నాయకత్వాన్ని




**కీలకమని గ్రహించడం అవసరం. అది జరగనిచోట పర్యవసానాలు చూస్తూనే ఉన్నాం.వాస్తవానికి 1885లో కాంగ్రెస్ పార్టీ స్థాపనలోనే ఫెడరలిజం దృక్పథం ఇమిడి ఉంది. కొద్దిమంది ఉన్నత విద్యావంతులు కేంద్రస్థానంలో ఉండి పార్టీని ఏర్పాటు చేసినా, దానికి దేశవ్యాప్త నిర్మాణాన్ని, స్వభావాన్ని కలిగించేందుకు వేర్వేరు ప్రాంతాలవారిని పార్టీలోకి తీసుకువచ్చేందుకు ఎన్నెన్ని ప్రయత్నాలు చేశారో కాంగ్రెస్ చరిత్రలో ఉన్న విషయమే. పార్టీని ఆ విధంగా నిర్మించటంతో పాటు ఆ వేర్వేరు ప్రాంతాల ప్రజల ఆలోచనలు, కోరికలు కూడా పార్టీ ఆశయాల్లో ప్రతిఫలించేట్టు చూశారు. ఆ విధంగా మాత్రమే కాంగ్రెస్ నిజమైన అర్థంలో జాతీయ పార్టీ అయింది. అదే సమయంలో ప్రాంతీయ ప్రాతినిధ్యాల మూలంగా ఫెడరల్ పార్టీ అయింది. అప్పటి నుంచి 65 ఏండ్ల తర్వాత 1950లో స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని ప్రకటించుకునే వరకు ఈ కోణం నుంచి సాగిన చరిత్ర ఏమిటో తెలిసిందే కనుక ఇక్కడ ప్రస్తావించనక్కరలేదు.**

1950 తర్వాతి పరిణామాలను చూసే ముందు ఒకసారి గతంలోకి వెళ్లటం అవసరం. అందువల్ల, పైన అనుకున్నట్టు, ఫెడరలిజం దృక్పథపు మూలాలు చరిత్రలో ఏ విధంగా ఉన్నాయి? అవి ఎటువంటి పాత్రను పోషించాయి? వాటి అవసరం ఆధునిక ప్రజాస్వామ్యంలో నేటికీ ఎంత ఉన్నది? దానిని అనుసరించకపోవడం వల్ల కలిగే

లక్ష్యాలు, స్వతంత్ర భారత రాజ్యాంగ ఆశయాలకు భంగకరంగా ప్రాంతీయతలను, వైవిధ్యాలను అణచివేసి కేంద్రీకృత ధోరణిలో పాలించజూడటం వల్లనే ఉభయ శక్తులకు మధ్య ప్రచ్ఛన్న యుద్ధాలు, బహిరంగ యుద్ధాలు సాగుతూ వస్తున్నాయి. కాంగ్రెస్ బీజేపీల తీరు మారనంతకాలం పరిస్థితి ఇదే విధంగా ఉంటుంది.రకరకాల వ్యూహాలు, ఎత్తుగడలతో ప్రాంతీయతలను, ప్రాంతీయ శక్తులను అణచివేయగలమని, కబళించగలమని ఈ రెండు పార్టీలు ఆశిస్తున్నట్టు గతంలో జరగలేదు, భవిష్యత్తులో జరగటం కూడా అసంభవమని కొద్దిపాటి అవగాహన ఉన్నవారెవరైనా గ్రహించగలరు. ఈ రోజున దేశంలో ఇన్నిన్ని ప్రాంతీయ పార్టీలు ఏర్పడి వర్ధిల్లడం ఫెడరలిజం సజీవతకు తిరుగులేని తార్కాణం.పైన అనుకున్నట్టు ప్రాంతీయతల మూలాలు తమ వైవిధ్యతలు, భాషా సంస్కృతులు, ఆత్మగౌరవాలు, అస్తిత్వాలు, హక్కులు, స్వయం పాలనలో ఉంటాయి. క్రీస్తు పూర్వం నుంచి నేటి వరకు అవే వాటి పునాదులు. స్వరూప స్వభావాలు, మనుగడలు. ఇదంతా 1885 నాటికి, 1950 నాటికి బాగా తెలిసి కూడా కాంగ్రెస్ పార్టీ వీటిని దెబ్బతీసే సాహసం ఎందుకు చేసిందన్నది అర్థం చేసుకోవాల్సిన విషయం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చే సమయానికి తమిళనాడు, పంజాబ్, జమ్మూ-కశ్మీర్ ప్రాంతాల్లో మాత్రమే ప్రాంతీయ రాజకీయ వేదికలు బలంగా ఉండేవి.నెహ్రూ జీవించి ఉన్నంత వరకు కొద్ది అటు ఇటుగా ఫెడరల్ ఏర్పాట్ల పట్ల గౌరవం ఉండేది. బలమైన కేంద్రంతో పాటు బలమైన రాష్ట్రాలు అవసరమన్నది అప్పటి ఆలోచన. సహకార ఫెడరలిజమన్నది ఒక ప్రకటిత ఆశయం. ఈ లక్ష్యాలకు నెహ్రూ పాలనలోనూ కొన్ని ఉల్లంఘనలు జరగకపోలేదు గానీ, అది ఒక ధోరణిగా మారలేదు. రాష్ట్రాల పట్ల, ప్రాంతీయ శక్తుల పట్ల తగు గౌరవాలు ఉండేవి.ఇది మారటం ఇందిరాగాంధీ కాలం నుంచి మొదలైంది. ఆమెకు తన వ్యక్తిగత స్వభావం, రాజకీయ సమస్యల కారణంగా కేంద్రీకృత రాజకీయాధికారం అవసరమైంది. ఈ కేంద్రీకరణ ధోరణిని తను రాష్ట్రాల విషయంలోనే కాదు, తమ స్వంత పార్టీ కాంగ్రెస్ విషయంలోనూ చూపారు. మరొకవైపు, మార్క్సిస్టు పరిభాషలో చెప్పాలంటే, నేషనల్ బూర్జువాజీ అనేది విస్తరిస్తూ ప్రాంతీయ ఆర్థిక వనరులను క్రమంగా తన అధీనంలోకి తెచ్చుకోవటం మొదలుపెట్టింది. అటువంటి పొలిటికల్ ఎకానమీలో విదేశీ ఆర్థిక శక్తుల ప్రాబల్యం

ఒకప్పటి వలె నమ్మటం లేదు. ఒప్పందపు చర్చల విషయమై తమ డిమాండ్లతో ముప్పుతిప్పలు పెడుతున్నాయి. ఇది చివరకు ఎట్లా తేలేదీ అగమ్యగోచరంగా మారింది. అయినప్పటికీ నాయకత్వం చింత పులుపు లక్షణాలనే ఇప్పటికీ చూపుతుండటం విశేషం. దీనంతటికీ మూలకారణం కేంద్రీకరణ ధోరణి యథావిధిగా కొనసాగుతూ, ఫెడరలిస్టు శక్తులను బలిగొనచూడటమేనని మళ్లీమళ్లీ చెప్పనక్కరలేదు. కానీ, ఈ కేంద్రీకరణ పార్టీలు ప్రాంతీయ పార్టీలను అంతం చేసేందుకు ఎప్పటినుంచో శతవిధాలుగా ప్రయత్నించి కూడా విఫలమవుతున్నాయి.బీజేపీ వ్యవహరణ కూడా కాంగ్రెస్‌కు కార్బన్ కాపీ వలెనే ఉన్నది. కాంగ్రెస్ సుదీర్ఘ వైఫల్యాల కారణంగా ఏర్పడిన శూన్యంలోకి, అట్లాగే కాంగ్రెస్‌కు తాము ప్రత్యామ్నాయమంటూ ముందుకొచ్చిన వివిధ మధ్యేమార్గ ఫ్రంట్‌లు కూడా విఫలమైన శూన్యంలోకి విజయవంతంగా ప్రవేశించిన బీజేపీ, తన అధికారాన్ని పదిలపరుచుకునేందుకు మతాన్ని కూడా విజయవంతంగా ఉపయోగించుకుంటున్నది. అయితే ఇక్కడ ముఖ్యంగా గమనించవలసింది ఏమంటే, ఈ పార్టీది కూడా కాంగ్రెస్ వలెనే రాజకీయ, ఆర్థిక, పరిపాలనాపరమైన కేంద్రీకరణ విధానం. కాంగ్రెస్ కన్నా మరింత ఎక్కువగా, పరిపూర్ణంగా. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగపరమైన ఫెడరలిజానికి కనీసం నటనలతో కూడిన విధేయతను చూపుతుంది. ఆచరణలో నూటొక్క ఉల్లంఘనలకు పాల్పడుతుంది. కానీ, అందుకు భిన్నంగా బీజేపీ మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ తన సిద్ధాంత పత్రాల్లో లిఖితపూర్వకంగా ఫెడరలిజాన్ని, భాషా ప్రయుక్త రాష్ట్రాలను వ్యతిరేకించింది. కేంద్రీకృత రాజ్యమే తన సిద్ధాంతమని, లక్ష్యమని ప్రకటించింది. ఈ విధమైన చర్చ అంతటి తర్వాత, తమకు తమ రాష్ట్రానికి కావాల్సింది ఫెడరలిజమో లేక కేంద్రీకృత పాలనో తేల్చుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉంటుంది. ఇది వారి వర్తమానానికే గాక దీర్ఘకాలిక భవిష్యత్ ప్రయోజనాలకు సంబంధించిన ప్రశ్న. దేశంలోని అనేక ఇతర ప్రాంతాలకు వలెనే తెలంగాణ ఉపజాతీయత, ఫెడరలిజం కూడా దాని మూలాల్లోనే ఉన్నాయని ప్రజలు గ్రహించాలి. వాటిని శక్తిమంతం చేసుకోవాలి.

## గాంధీ మార్గం అనుసరణీయం





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అహింస, సత్యా గ్రహం అనే ఆయుధంతో స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుకు నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మునిసిపల్ చైర్మన్ తిరుణగరుభార్గవ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, సీనియర్ నాయకులు పైడిమరి నర్సింహారావు, బ్లాక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, బసవయ్య గౌడ, చాంద్ పాషాలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం తీసుకొని రావాలని గొప్ప విలువలతో కూడిన ఉద్యమం నడిపి మనకి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన గొప్ప మహా నేత మహాత్మా గాంధీ స్ఫూర్తి, వారి ఆలోచనలను భావితరాలకు చాటిచెప్పాల్సిన బాధ్యత మనందరి మీద ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఎంపీటిసిల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ఆర్య వైశ్య సంఘం నాయకులు తెడ్ల జవహర్ బాబు, ఎల్. పాండురంగయ్య, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు శర్మ అకాల మృతి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ పాత్రికేయులు నందిభట్ల జనార్ధన శర్మ (60)హైదరాబాద్ లో మంగళవారం రాత్రి మరణించారు. మిర్యాలగూడ పట్టణంలో గోడ పత్రిక నుండి తెలిసిన వార్తలు రాస్తూ అంచెలాంచెలుగా రాష్ట్ర స్థాయి పత్రికలకు స్టాఫ్ రిపోర్టర్ గా పని చేశారు. మిర్యాలగూడ డివిజన్ ఆంధ్రప్రభ రిపోర్టర్ గా, అనంతరం నల్లగొండ జిల్లా ఆంధ్రప్రభ రిపోర్టర్ గా, హైద్రాబాద్ లో స్టాఫ్ రిపోర్టర్ గా, మన తెలంగాణ దిన పత్రిక స్టాఫ్ రిపోర్టర్ గా పని చేశారు. అశ్వస్థతకు గురి కాగా గచ్చిబౌలి ఎఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చివరి శ్వాస వదిలారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు. కుమార్తె ఉన్నారు. ఆయన పార్థివ దేహాన్ని మిర్యాలగూడ రెడ్డి కాలనీ లోని ఆయన నివాసానికి తీసుకువచ్చి, బుధవారం ఉదయం తిరిగి ఘట్కేసర్ లోని ఆయన నివాసానికి తీసుకొని వెళ్తారని అక్కడే అంత్యక్రియలు నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతికి జర్నలిస్టులు ఖాజాహమీదుద్దీన్, అక్షిత చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి,రంగా శ్రీనివాస్, వాడపల్లి రమేష్, జీ.వెంకన్న, మనోజ్, ఎండి అస్లాం, కలిమెల నాగయ్య, బొంగరాల మట్టయ్య, అయూబ్, మహేష్, దండ భాస్కర్ లు సంతాపం ప్రకటించారు.

## పంచాయతీ భవనాలను ప్రారంభించిన ఎంపీపీ సరళ, జడ్పీటీసి తిప్పన

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం చింతపల్లి మరియు హట్యా తండ, తక్కెళ్లపహడ్ తండా గ్రామాలలో ఎంజిఆర్జిఎస్ నిధుల నుంచి 60 లక్షల రూపాయలతో నిర్మాణం పూర్తి చేసుకున్న నూతన గ్రామ పంచాయతి భవనాలను మాజీ శాసన సభ్యులు, జడ్పీటీసీ తిప్పన విజయసింహ రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంతు రెడ్డితో కలిసి ప్రారంబించారు. కార్యక్రమములో సర్పంచ్ లు బానావత్ లలిత సక్రు నాయక్, లచ్చిరాం నాయక్, భూక్యా సైదమ్మ మాంజ నాయక్, రైతు బంధు జిల్లా కమిటీ మెంబర్ చౌగాని బిక్షం గౌడ్,మాజీ ఎంపీటీసీ లు భూక్యా సైదా నాయక్, పానుగోతు ఈశ్వర్ నాయక్, కిషన్ నాయక్, చింతల వెంకటేశ్వర్లు, మూడు గ్రామాల పాలక వర్గం, గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



# పల్లెలో విరిసిన పద్మం 'కూరెళ్ల'

**పల్లెలో విరిసిన పద్మం 'కూరెళ్ల'**

**కూరెళ్ల వారి తోటలో విరబూసిన పద్మం**

**కూరెళ్ల విఠలాచార్యకు కేంద్ర పురస్కారం**

**ఇంటినే గ్రంథాలయంగా మార్చిన మహానుభావుడు**










పల్లెటూరి కవి, విమర్శకుడు, విద్యావ్యాప్తికి ఎనలేని కృషి చేసిన కూరెళ్ల విఠలాచార్యకు అరుదైన గౌరవం దక్కింది. ఆయన కృషిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డును ప్రకటించింది. సొంత ఇంటినే గ్రంథాలయంగా మార్చి సమాజానికి, ముఖ్యంగా గ్రామీణ యువతకు విజ్ఞానాన్ని అందిస్తున్న ఆయన 2021 డిసెంబరు 6న మనకీబాతలో ప్రధాని మోదీ ప్రశంసలు అందుకోగా, ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా పద్మశ్రీ పురస్కారం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా 'అక్షిత దినపత్రిక ' అందిస్తున్న ప్రత్యేక కథనం

రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలోని అమ్మమ్మ ఇంట్లో జన్మించిన కూరెళ్ల విఠలాచార్య విద్యార్థి దశ నుంచే కవితలు రాశారు. వెల్లంకి స్వగ్రామం కాగా, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా రామన్నపేట మండలం మునిపంపులలో 1959లో చేరారు. 1960లో యాదగిరిగుట్ట మండలం వడాయిగూడెం పాఠశాలకు బదిలీ అయ్యారు. ఆ గ్రామస్థులు తమ పిల్లలను పాఠశాలకు పంపేవారు కాదు.దాంతో పిల్లల తల్లిదండ్రులకే చదువు నేర్పాలన్న సంకల్పంతో 'సచ్చేలోపు...సంతకమైనా నేర్చుకో.'.. అన్న నినాదంతో ఆయన వారికి పలకలు కొనిచ్చి తల్లిదండ్రులకు చదువు నేర్పించారు. వారి పిల్లలను బడికి పంపేలా కృషి చేశారు.ఉపాధ్యాయ వృత్తిలో తెలుగు భాషాభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారు.

### కలం నుంచి 25 రచనలు

కూరెళ్ల విఠలాచార్య ఇప్పటివరకు 25 రచనలు చేయగా అందులో 22 ముద్రితమయ్యాయి.మిగిలిన మూడు పుస్తకాలు ముద్రించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఆయన రచనల్లో విఠలేశ్వర శతకం,శిల్పాచార్యులుతెలుగు నవలల్లో స్వాతంత్రోద్యమ చిత్రణ(పీహెచడీ సిద్ధాంత గ్రంథం), తెలుగులో గొలుసు కట్టు నవలలు(ఎంఫిల్ సిద్ధాంత గ్రంథం) పుస్తకాలు ఆయనకు బాగా పేరు తెచ్చాయి. వీటితో పాటు స్వాతంత్రోద్యమం-ఆంధ్రప్రదేశలోని దాని స్వరూపం, మధురకవి కూరెళ్ల పీఠికలు, స్మృత్యంజలి, కవితాచందనం, తెలంగాణ కాగడాలు- సీస మాలిక, కూరెళ్ల వ్యాసాలు, మా ఊరి వెలుగు, కవిరాజు ఏలె ఎల్లయ్య, చద్దిమూటలు, దొందూ దొందే, సింగి-సింగడు(నాటిక), మన కథ(బుర్ర కథ), హైదరాబాద్ సంస్థానం-నల్లగొండ జిల్లాలో రజాకార్ల దురంతాలు,కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్, వంద శీర్షికలు, వంద సీసాలు,తెలంగాణోద్యమ కవితలు, కూరెళ్ల నానీలు, గోవిలాపం పుస్తకాలను రచించి ముద్రించారు. మరో మూడు పుస్తకాలు ముద్రించాల్సి ఉంది.

### ఇల్లే గ్రంథాలయం

విఠలాచార్య చదువుకునే సమయంలో పుస్తకాలు కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత లేక ఇబ్బందిపడ్డారు. తోటి విద్యార్థులు పగలు చదువుకున్నాక రాత్రి పడుకునే సమయంలో వారి వద్ద నుంచి పుస్తకాలు తీసుకుని రాత్రి చదివి ఉదయం తిరిగి ఇచ్చేవారు.నాడు భువనగిరి, నల్లగొండ, సూర్యాపేట లాంటి పట్టణాల్లో తప్ప గ్రంథాలయాలు అందుబాటులో ఉండేవికావు.పుస్తకాల కోసం ఎంతో ఇబ్బంది పడ్డ ఆయన గ్రామీణ విద్యార్థులు,యువకులు, పరిశోధకులకు అందుబాటులో ఉండేలా గ్రామీణ ప్రాం తంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో వెల్లంకిలో స్థలం అడగ్గా ఎవరూ ఇవ్వలేదు. దీంతో తన సొంత ఇంట్లోనే గ్రంథాలయం ఏర్పాటు చేసి ఇంటిని సాహిత్య కుటీరంగా మార్చారు. తనకున్న ఆరు ఎకరాల భూమి పేదల ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి ఇచ్చి, ఆ భూమికి ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షలను గ్రంథాలయానికి వెచ్చించారు. ఇంట్లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని 13 ఫిబ్రవరి 2014న అప్పటి నల్లగొండ జిల్లా కలెక్టర్ చిరంజీవులు ప్రారంభించారు. ఆనాడు 5 వేల పుస్తకాలతో ప్రారంభమైన గ్రంథాలయం నేడు రెండు లక్షల పుస్తకాలతో రాష్ట్రంలో అతిపెద్ద గ్రామీణ గ్రంథాలయంగా నిలిచింది.550చదరపు గజాల తన ఇంటి స్థలంలో సుమారు 200 బీరువాలు పట్టేలా,ఎక్కువ మంది కూర్చొని చదువుకునేలా విశాలమైన భవనం నిర్మించారు. ఆ భవనాన్ని ఫిబ్రవరిలో గవర్నర్ చేత ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.ఇటీవల గవర్నర్ తమిళిసైని కలిసి గ్రంథాలయ ప్రారంభానికి సమయం ఇవ్వాల్సిందిగా కోరారు.గ్రంథాలయానికి ఎక్కువ పుస్తకాలు సేకరించేందుకు గాను 'గ్రంథ భిక్ష' పేరుతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తన శిష్యుల్లో జిల్లాకు ఒకరిని బాధ్యులుగా నిర్ణయించి, వారి ద్వారా దాతల నుంచి పుస్తకాలు సేకరించారు.

### నిర్వహించిన పత్రికలు

బాపూ భారతి, మా తెలుగు తల్లి, వలివెలుగు, మన పురోగమనం, చిరంజీవి, ప్రియంవద, ముచికుంద, లేఖిని.

### కూరెళ్ల ప్రోత్సాహంతో...

వెల్లంకిలో సత్యగాయత్రీ ఆశ్రమం, ఆచార్య కూరెళ్ల ఫౌండేషన, బతుకమ్మ తల్లి కళాబృందం, ఆచార్య కూరెళ్ల గ్రంథాలయం, శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి భజనమండలి, అరుంధతి సేవా సంస్థ, పూర్వ విద్యార్థుల సమితి, మోత్కూరులో ప్రజాభారతి, నల్లగొండలో మిత్రభారతి, వలిగొండ కళాభారతి, చౌటుప్పల్‌లో అక్షర కళాభారతి ,రామన్నపేటలో చైతన్య కళాస్రవంతి, సాహితీ స్నేహితులు, స్పందన, ఆత్మీయులు, బాల భాతి, యాదాద్రిభువనగిరి జిల్లా రచయితల సంఘం లాంటి సాహితీ, సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంస్థల ఏర్పాటులో కీలకపాత్ర పోషిస్తూ వాటి ద్వారా సాహిత్య, కళాభివృద్ధికి కృషి చేస్తున్నారు.

### అంకిత గ్రంథాలు

ఏనుగు నర్సింహారెడ్డి కావ్యం 'నేనే', డా.జనువాడ రామస్వామి 'వేకుల రేఖలు, రాజదండం', పెండెం జగదీశ్వర్ 'ఆంధ్ర ప్రదేశ జానపద కథలు' బండ్ల కృష్ణ' కృష్ణ గీతాలు, బొడ్డు వెంకటేష్ 'అష్టపదులు', గంజి నర్సింహ 'ముచికుంద మరియు ప్రేమ శతకం', దాసోజు జ్ఞానేశ్వర్ 'రణగీతం' ఆయనకు అంకితమిచ్చారు.

### కూరెళ్ల ఇతివృత్తంగా గ్రంథాలు

కూరెళ్లాన్వయ విఠలా(శతకం), కూరెళ్ల వారి జీవన రేఖలు(పద్యకావ్యం), సాహితీమూర్తి కూరెళ్ల, కూరెళ్ల జీవితం(పద్యకావ్యం), కూర్మిసరం, కవితల్లో కూరెళ్ల ఇతివృత్తంగా ప్రముఖులు పుస్తకాలు రాశారు. డాక్టర్ కూరెళ్ల వ్యక్తిత్వం-సాహిత్యంపై డాక్టర్ నాగపురి శ్రీనివాసులు, విఠలాచార్య విఠలేశ్వర శతకం-ఒక పరిశీలన అనే అంశంపై మల్లిఖార్జున పరిశోధక గ్రంథాలు రాశారు.

### వరించిన పురస్కారాలు

విఠలాచార్య పలు పురస్కారాలను అందుకున్నారు. వాస్తు శిల్పి బీఎన.రెడ్డి, ప్రజాకవి సుద్దాల హన్మంతు, 1979 నల్లగొండ జిల్లా ఉత్తమ ప్రధానాచార్య, రాష్ట్రోపాధ్యాయ సంఘం వారిచే నల్లగొండ స్వర్ణోత్సవ, నల్లగొండ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల చేత 'ఆచార్య' బిరుదు, 2019లో దాశరథి పురస్కారం. ఇప్పుడు పద్మశ్రీ వీటితో పాటు 35కు పైగా ఆయన వివిధ సంస్థల నుంచి అవార్డులు, 10 సంస్థల నుంచి జీవన సాఫల్య పురస్కారం అందుకున్నారు.

### ప్రధాని నోట కూరెళ్ల మాట..

– 26.12.2021న మన్కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ

మన దేశం అసాధారణ ప్రతిభావంతులతో సుసంపన్నమై ఉంది. ఆ ప్రతిభామూర్తుల సృజనాత్మకత ఇతరులను ఏదైనా చేయగలదు. ప్రేరేపించగలదు. అలాంటి వారిలో కవి కూరెళ్ల విఠలాచార్య ఒకరు.

### పూర్వజన్మ సుకృతం

**– డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యులు**

పల్లెపట్టుగా ఉంటూ అక్షర సేవలందిస్తున్నందుకు ప్రధాని నరేంద్రమోదీ 'మన్కీ బాత్' కార్యక్రమంలో ప్రశంసించడం, నేడు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించడం నా పూర్వజన్మ సుకృతం. ఈ పురస్కారం ఎంతో ధైర్యాన్ని, సంతోషాన్ని ఇచ్చింది. నా జీవితం ధన్యమైందని భావిస్తున్నాను.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com







# సూర్యాస్తమయ వేళ గుర్రపు స్వారీ

అగ్ర కథానాయిక సమంత అనారోగ్యం కారణంగా కొంతకాలం నటనకు విరామం ఇచ్చిన విషయం తెలిసిందే. కాగా, ఆమె కొన్ని వారాలుగా గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఈ నెల 28న సమంత ఇన్‌స్టాగ్రామ్ పేజీలో తాను గుర్రపు స్వారీ చేస్తున్న వీడియోను షేర్ చేశారు. ఈ వీడియో ఇప్పుడు అన్ని సోషల్ మీడియా వేదికల్లో వైరల్‌గా మారింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో సూర్యాస్తమయ సమయంలో ఆమె గుర్రంపై స్వారీ చేస్తున్న దృశ్యం చూపరులను అమితంగా ఆకట్టుకుంటున్నది. అయితే తన తదుపరి ప్రాజెక్టు కోసం గుర్రపు స్వారీ చేయడంలో పాఠాలు నేర్చుకుంటున్నారా..? అభిరుచి కోసమా అనేదిప్పుడు రహస్యమే. ప్రస్తుతానికైతే రాబోయే ప్రాజెక్టును సమంత ప్రకటించలేరు. నటనకు కొంత విరామం ఇచ్చిన ఆమె పలు దేశాల్లో పర్యటిస్తున్నారు. మోయోసైటిస్‌తో బాధపడుతున్న సమంత దాని నుంచి వీలైనంత త్వరగా కోలుకోవడంపై దృష్టి సారించారు. శివ నిర్వాణ దర్శకత్వంలో వచ్చిన 'ఖుషి'లో సమంత హీరో విజయ్ దేవరకొండతో కలిసి నటించారు. రాజ్, డీకే దర్శకత్వంలో 'సిటాడెల్' వెబ్‌సిరీస్ ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉంది. ఆంథోనీ రస్సో నిర్మించిన ఈ యాక్షన్ సిరీస్‌లో వరుణ్ ధావన్, సమంత ప్రధాన పాత్రలు పోషించారు.

# పవిత్ర ప్రేమకు దృశ్యరూపం

మణికందన్, శ్రీగౌరిప్రియ, కన్న రవి ప్రధాన పాత్రల్లో నటించిన తమిళ చిత్రం 'ట్రూ లవర్'. ప్రభురామ్ వ్యాస్ దర్శకుడు. ఈ చిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్, మారుతి టీమ్ ప్రొడక్షన్స్ సంస్థలు తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నాయి. దర్శకుడు మారుతి, నిర్మాత ఎస్‌కేఎన్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం టీజర్‌ను రిలీజ్ చేశారు. దర్శకుడు ప్రభురామ్ చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'నా నిజజీవితంలో చూసిన సంఘటనల స్ఫూర్తితో ఈ కథ రాసుకున్నా. నేటితరం యువతీ యువకుల ప్రేమబంధాలు, వాటిలో తలెత్తె సంఘర్షణ నేపథ్యంలో భావోద్వేగ భరితంగా సాగుతుంది' అన్నారు. ప్రేమజంట తమ ప్రయాణంలో ఎదుర్కొన ఒడిదుడుకులను ఈ సినిమాలో హృద్యంగా చూపించారని నిర్మాత ఎస్‌కేఎన్ తెలిపారు. మనం చూసిన జీవితంలా అనిపిస్తూ సహజమైన ఉద్వేగాలతో ఈ సినిమా ఆకట్టుకుంటుందని దర్శకుడు మారుతి చెప్పారు. ఆధునిక యువత ప్రేమ సంఘర్షణకు అందమైన దృశ్యరూపంలా ఈ సినిమా ఉంటుందని కథానాయిక నాయకానాయికలు పేర్కొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: శ్రేయాస్ కృష్ణ, సంగీతం: సీన్ రోల్డన్, రచన-దర్శకత్వం: ప్రభురామ్ వ్యాస్.



# రిలీజ్ ఇష్యూస్‌ని పరిష్కరించాం

సినీరంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం గురించి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, మరోమారు ఆయన్ని కలిసి పరిశ్రమల సమస్యలను వివరిస్తామని చెప్పారు అగ్ర నిర్మాత, తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దిల్ రాజు. సోమవారం హైదరాబాద్‌లో తెలుగు ఫిలిం ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంయుక్త సమావేశాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ 'మా అభ్యర్థన మేరకు రవితేజ 'ఈగల్' చిత్రం సంక్రాంతి బరి నుంచి తప్పుకుంది. రిలీజ్ డేట్‌ను ఫిబ్రవరి 9కి మార్చుకోవడం జరిగింది. ఇప్పుడు అదే తేదికి సందీప్‌కిషన్ 'ఊరి పేరు భైరవ కోన' అనౌన్స్ చేశారు. ఈ విషయం ఛాంబర్ దృష్టికి రాగానే వెంటనే చిత్ర నిర్మాతలు అనిల్ సుంకర, రాజేష్‌తో మాట్లాడటం జరిగింది. మా వినతిని మన్నించి ఫిబ్రవరి 16కు సినిమాను మార్చుకుంటామని చెప్పారు.




# తెలుగమ్మాయిలే బెటర్

'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' చిత్రం ద్వారా కథానాయికగా పరిచయమవుతున్నది శివానీ నాగరం. చక్కటి గ్రామీణ కథ ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వడం ఆనందంగా ఉందని చెప్పిందీ భామ. సుహాస్ హీరోగా దుశ్యంత్ కటికనేని దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఫిబ్రవరి 2న విడుదలకానుంది. ఈ సందర్భంగా శివానీ నాగరం పాత్రికేయులతో మాట్లాడుతూ 'హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్‌కు వెళ్లే కథానాయికగా సెలెక్ట్ చేయడం ఆనందంగా అనిపించింది. ఈ సినిమా కోసం నెల రోజుల పాటు ప్రిపేర్ అయ్యాను. ప్రతి డైలాగ్‌ను గుర్తుపెట్టుకున్నా. దాంతో షూటింగ్‌లో కష్టమనిపించలేదు. ఈ సినిమాలో నేను లక్ష్మి అనే అమ్మాయి పాత్రలో కనిపిస్తాను. నాకు కూచిపూడి డ్యాన్స్‌లో మంచి అనుభవం ఉంది. పిల్లలకు సంగీతం నేర్పిస్తుంటా. దాంతో డ్యాన్స్ విషయంలో అంత కష్టంగా అనిపించలేదు. హీరోయిన్‌గానే కాదు.. కథలో కీలకంగా ఉండే పాత్రలు చేయడానికైనా సిద్ధంగా ఉన్నా. ప్రతిభ కలిగిన తెలుగమ్మాయిలు ఇండస్ట్రీలో చాలా మంది ఉన్నారు. తెలుగమ్మాయిలు హీరోయిన్స్‌గా నటిస్తే భాష విషయంలో ఎన్నో అడ్వాంటేజెస్ ఉంటాయి' అని చెప్పింది.



# ఫిబ్రవరి 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ రాక

**కొడంగల్ లో రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లు**

**పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి అధికారులకు ఆదేశించారు**

**సిటిజన్ క్లబ్ ఆవరణలో నుంచి నియోజకవర్గంలో పలు అభివృద్ధి శంకుస్థాపాలు.**



కొడంగల్,అక్షిత ప్రతినిధి:

కొడంగల్ నియోజకవర్గానికి వచ్చేనెల ఫిబ్రవరి 5న తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, నారాయణపేట జిల్లా ఎస్పీ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ లింగాయ నాయక్, రాహుల్ శర్మ, ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అంతర్గతంగా చర్చించారు. అనంతరం ముఖ్యమంత్రి కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతి రెడ్డి సమక్షంలో లో పలు కార్యక్రమాలు చర్చించి సీఎం పర్యటన భాగంగా ఎలిఫడ్ స్థలాన్ని పరిశీలించారు. అక్కడి నుంచి శ్రీ మహాలక్ష్మి దేవస్థానం ప్రత్యేక పూజలను నిర్వహించి అనంతరం ఆర్ఎంబి అతి గృహాన్ని పరిశీలించారు. సిటిజన్ క్లబ్ ఆవరణలో నియోజకవర్గం పల అభివృద్ధి శంకుస్థాపన చేయనున్నారు ఆరు తెలిపారు రాఘవేందర్ ఫంక్షన్ హాల్ లో పలు కార్యక్రమాలకు హాజరు కానట్లు అక్కడి నుంచి బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు సీఎం పర్యటనకు లోటుపాటేలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కు సూచనలు సలహాలు చేశారు కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఉషారాణి, మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ కుమార్, డెవలప్మెంట్ అథాటి ఇంచార్జ్ వెంకటరెడ్డి, తాండూర్ ఆర్డిటిఓ శ్రీనివాస, కృష్ణ,గోపాల్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ ఇతర పంచాయతీ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్యశిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ పరికపల్లి శ్రీను



ఖమ్మం/అక్షిత బ్యూరో :

కొణిజర్ల మండలం పెద్ద మునగాలలో పశు వైద్య శిభిరాన్ని గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పశువులకు ఏ అనారోగ్య సమస్య వున్న వైద్యులు అందుబాటులో వుంటారని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అలాగే పశు వుల పెంపకాన్ని మరింత అభివృద్ధి చెందేలా లాభదాయకంగా అర్జించాలని పాడి పరిశ్రమను పెంపొందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొణిజర్ల పశువుల వైద్యులు బి. శ్రీనివాస్ నాయక్ సూపర్వైజర్ చారి పెద్దమనగాల గోపాల మిత్రలు రమేష్ సుధాకర్ అప్పారావు గ శ్రీను చిన్న నరసింహారావు పాల్గొన్నారు.

## నూతన సీఐ ని సన్మానించిన సీపీఐ నాయకులు



చేర్యాల,జనవరి 30 అక్షిత ప్రతినిధి:

చేర్యాల నూతన సీఐగా ఎల్ శ్రీనివాస్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ఆధ్వర్యంలో సిఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. సిఐని కలిసిన వారిలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సీపీఐ మద్దూరు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, ధూల్మిట్ట మండల కార్యదర్శి వలబోజు నర్సింహా చారి, చేర్యాల మండల సహాయ కార్యదర్శి బండారి సిద్ధులు, రైతు సంఘం మండల కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పొన్నబోయిన మమత, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్శన్, నంగి కనకయ్య, తిగుల్ల కనకయ్య తదితరులు ఉన్నారు.

## పేకాట స్థావరం పై దాడి.

**నలుగురు వ్యక్తులు అరెస్ట్, రెండు బైకులు, మూడు సెల్ ఫోన్లు, 2030 రూపాయల నగదు స్వాధీనం**

**8 మంది పరారైనారు.**

**పేకాట రాయుళ్లు 12 మంది పై కేసు నమోదు.**

గరిడేపల్లి అక్షిత న్యూస్.



ఈ రోజు గరిడేపల్లి మండలం కుతుబ్షాపురం గ్రామ శివారులో డబ్బులను పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారు అని పక్కా సమాచారం మేరకు అట్టి పేకాట నడుస్తున్న స్థలం వద్దకు వెళ్ళి రైడ్ చేయగా నలుగురు వ్యక్తులు కారింగుల లచ్చయ్య, షేక్ సలీం, కారింగుల చిన్న రామయ్య, చలిగంటి అంజయ్య లను పట్టుబడి చేయనైనది అట్టి స్థలం వద్ద నుండి ఎనిమిది మంది పారిపోయినారు. దొరికిన వారి వద్ద నుండి మూడు సెల్ ఫోన్ లు, రెండు బైక్ లు, %=ం%. 2,030 లు నగదు పట్టుబడి చేసి దొరికిన, మరియు పారిపోయిన వ్యక్తులు చిత్తలూరి శివకృష్ణ, షేక్ ఉద్దండు, చిత్తలూరి రామయ్య, నీలకంటి నాగేంద్ర, నెమ్మది సతీష్, చలిగంటి రాంబాబు, కీర్తి గోపి, మదన్ లపై కేస్ నమోదు చేయనైనది అని యస్ ఐ వెంకట్ రెడ్డి తెలిపినారు. ఇట్టి దాడిలో సిబ్బంది నాగేశ్వరావు, నగేష్, చాంద్ పాషా లు పాల్గొన్నారు.

## ఆటోలో పరిమితికి మించి ప్రయాణిస్తే ప్రమాదం... ఎస్ ఐ దామోదర్

చేర్యాల,జనవరి 30 అక్షిత ప్రతినిధి:

చేర్యాల పట్టణ డ్రైవర్లకు రోడ్ సేఫ్టీ (15 జనవరి, 2024 నుండి 14 ఫిబ్రవరి,2024 వరకు) మాసోత్సవాల సందర్భంగా మంగళవారం ఆటో డ్రైవర్లకు మరియు ప్రజలకు రోడ్ ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల లో భాగంగా, ఎస్ ఐ దామోదర్ మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించిన ప్రయాణికులు ప్రయాణించడం వల్ల జరిగే ప్రమాదాల గురించి మరియు ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు,ప్రయాణికులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కోదాడ మాజీ ఎంపిపి కవిత ఇంటి పై ఉద్రిక్తత











కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో మాజీ ఎంపిపి చింత కవిత ఇంటి ముందు నాయి బ్రాహ్మణులు ధర్నా కార్యక్రమం చేపట్టారు సర్వే నెంబర్ 452 లో తమ భూమి ఉందని వారు తెలిపారు నాయి బ్రాహ్మణుల మధ్య మాజీ ఎంపిపి కవిత మధ్య పరస్పర ఒకరి పై ఒకరు వాదన చేసుకున్నారు మాకు న్యాయం చేసే వరకు ఇక్కడ నుండి కదిలేది లేదని టెంట్ వేసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఇరువురు మధ్య పోలీస్ అధికారులు డాక్యుమెంట్ పరంగా మాజీ ఎంపీపీ కవిత పేరుపైన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉన్నాయని మీ దగ్గర ఎలాంటి డాక్యుమెంట్ ఉన్న చట్టపరంగా ఇరువురు న్యాయస్థానంలో తెలుసుకోవాలని వారికి సూచించారు కానీ వారు కొంతసేపు ధర్నా కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కవిత మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుండి కబ్జాలో ఉన్నామని ఇంటి పర్మిషన్తో ఒక సంవత్సరం నుండి ఇల్లు నిర్మాణం చేపడుతుంటే ఎలాంటి ఆరోపణలు చేయని వీరు ప్రభుత్వ మారగానే అక్రమంగా మా ఇంటిపై ఇలాంటి ధర్నా కార్యక్రమాలు చేయటం మంచిది కాదన్నారు నేను అక్రమంగా వారి దగ్గర నుండి లాక్కోలేదని వారి కుటుంబ సభ్యుల అందరి సంతకాలతో పక్కా డాక్యుమెంట్స్ ఉన్నాయని తెలిపారు చంద్రారెడ్డి కుటుంబం భూములు దానం చేయడమే కానీ లాక్కోవడం తెలవదని సిసి రెడ్డి కాన్వెంట్ ఎమ్మార్వో ఆర్డీవో ఆఫీసులకు తమ సొంత విలువైన భూములను ఫ్రీగా ఇచ్చామని కోదాడ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని వారు తెలిపారు రెండు సంవత్సరాల నుండి ఇదే ఇంట్లో ఉంటున్నామని కోర్టు ద్వారా ఎవరికి న్యాయం జరిగినా దానికి నేను సిద్ధమేనని వారు తెలిపారుఅన్యాయంగా మరోసారి మా ఇంటి పై ధర్నా కార్యక్రమం చేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు అనంతరం సంఘటన స్థలం వద్ద పోలీసులు వారు వేసుకున్న టెంట్ ని తొలగించి చట్టపరంగా న్యాయస్థానంలో తేల్చుకోవాలని వారిని పోలీస్ స్టేషన్ కు తరలించిగొడవనుసర్దుమనిశారు.

## కుష్టు వ్యాధి సోకిన వారి పై వివక్షతను చూపరాదు



అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:

మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం న%శీ%దు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టు వ్యాధి అవగాహన ప్రచార కార్యక్రమం లో భాగముగా ఎంపీడీఓ మసూద్ షరీఫ్,పాల్గొని వైద్యాదుకారుల,ఆశ వర్కర్లు చేత ప్రతిజ్ఞ చేయించినారు.ఈ సందర్భంగా డాక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ కుష్ఠి వ్యాధి అనేది లెప్రో మైక్రోబ్యాక్టీరియా లెప్రమాటోసిన్ అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాపిస్తుంది ఈ వ్యాధి సోకిన వ్యక్తి శ్వాస ద్వారా బ్యాక్టీరియా ఇతరులకు చేరుతుంది ఇది సోకిన ఏడు రోజుల వరకు బ్యాక్టీరియా బతికే ఉంటుంది శరీరంపై తెల్లటి,రాగి,రంగు మచ్చలు రావడం,ఆ ప్రదేశంలో స్పర్శ లేకపోవడం,చేతి, గోళ్లు తిమ్మిర్లు ఉండడం లెప్రసీ వ్యాధి లక్షణాలని అన్నారు రెండు మూడు అంతకంటే ఎక్కువ మచ్చలు కలిగి ఉండడాన్ని గుర్తించి వైద్యుల సలహా మేరకు మందులు వాడితే వ్యాధి నయమయ్యే అవకాశం ఉంటున్నాదని తెలిపారు.నా సొంత కుటుంబ సభ్యులు లాగా భావించి కుష్ఠు వ్యాధి గ్రస్తులకు నేను ప్రేమతో చికిత్స చేస్తానని ఏ విధమైన వివక్షత చూపకుండా వారి ఆత్మ గౌరవని పరిరక్షచేలా శ్రద్ధాతో చికిత్స అందజేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నని తెలుపుటకు సంతోశిస్తున్నని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ షరీఫ్,మండల వైద్యాధికారి ఉపేందర్,సీహెచ్ ఓ షాహిద్, అంగన్వాడీ సూపర్వైజర్ నాగమణి,.ఏన్ఎం,సర్పంచ్ మర్రెడ్డి,కుర్ర ఫకీరా,అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## తండా టూ లో అభివృద్ధి మంచినీటి సమస్యలు పరిష్కరించాలి...-27వ వార్డు కౌన్సిలర్. ఎమ్మెల్యేకి వినతి...

మేడ్చల్, అక్షిత బ్యూరో:

దుండిగల్ పురపాలక పరిది దుండిగల్ తాండా టూ. 27 వార్డు కౌన్సిలర్ శంకర్ చౌహాన్ నాయక్. కార్యాలయంలోమర్యాదపూర్వకంగా.కలిసి ఎమ్మెల్యే వివేకానంద కు శాలువాతో సన్మానించి అనంతరం శంకర్ చౌహాన్ నాయక్ కౌన్సిలర్. తండా టూ లో అభివృద్ధి పనుల పై మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నదని అంగన్వాడి సెంటర్ తండాలో లేక గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నపిల్లల టీకాలకు గాగ్లాపూర్ వెళ్ళవలసి వస్తుంది లేక దుండిగల్ కు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాజు పల్లి చౌరస్తా నుండి తండా వరకు గుంతల మాయంగా.ఉన్న రోడ్డు తండా లో రేషన్ సౌకర్యం కల్పించాలని.పై.బడిన వృద్ధులు రేషన్.దుండిగల్ వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. తండా లో నెలకొన్న సమస్యలు పరిష్కరించే విధంగా. చూడాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ నాయక్.బీమ్ సింగ్ నాయక్. వార్డు అధ్యక్షులు అమర్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..



## ఉన్నది ఉన్నట్లు... ఉండదు కనికట్టు

**ప్రజల పక్షం... అక్షిత అక్షరం**

**ఐఅండ్ పిఆర్ జాయింట్ డెరైక్టర్ శ్రీనివాస్**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఉన్నది ఉన్నట్లు... ఉండదు కనికట్టుగా ప్రజలకు.. ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజాహితంగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందని ఐఅండ్ పిఆర్ జాయింట్ డెరైక్టర్ శ్రీనివాస్ ఆకాంక్షించారు. మంగళవారం ఐఅండ్ పిఆర్ కార్యాలయంలో అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఅండ్ పిఆర్ జాయింట్ డెరైక్టర్ శ్రీనివాస్మాట్లాడుతూ ప్రజల చేతుల్లో పాశు పతాస్త్రంగా..ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందన్నారు.నిజాలను నిర్భయంగా.. స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. వాస్తవాలకు దర్పణం పట్టేలా అక్షిత అక్షర సమరం సాగిస్తుందన్నారు. అనతి కాలంలోనే పాఠకుల ఆదరణను చురగొని ప్రధాన స్రవంతి కల్గిన పత్రికలకు ధీటుగా అక్షిత వెలుగొందుతుందన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం, 31 జనవరి 2024
పేజీలు : 8

## ఆర్థిక పునరావాసం పథకం కింద పంపిణి



వార్త 8లో

# మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి



**-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఫిబ్రవరి 3న నిర్వహించే మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ...మిగతా 2లో

## జంతు సంక్షేమానికి కృషి చేయాలి... కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో సమీక్షి నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఈ సందర్భంగా జంతు రక్షణ సంక్షేమం లో జాగ్రత్తలు పాటించాలనీ వాటికి అవసరమైన చోట సౌకర్యాలు వైద్యం సంక్షేమం సకాలం లో అందించి జంతు సంక్షేమానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమం లో పశు సంవర్ధక శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## నర్సంపేట మునిసిపాలిటీలో చైర్మెన్ సహా కౌన్సిలర్ల రాజీనామా

వార్త 8లో



## ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మనువాద మతోన్మాదం

వార్త 8లో



## వాస్విక్ ఫౌండేషన్ 2024 క్యాలెండర్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

వార్త 2లో



## జనగామలో...! హెల్తీగా ఉందామా..!!

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కేంద్రంలో ఉదయం యోగా, మార్నింగ్ వాక్ మరియు వ్యాయామం శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని సోమ వారం మార్నింగ్ వాక్కులో అన్నారు. ఎమ్మెల్యే పల్లా... జనగామ పట్టణంలోని బతుకమ్మ కుంటలో కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులతో కలిసి మార్నింగ్ వాక్ చేస్తూ పార్కులోని సౌకర్యాల గురించి వాకబు చేసారు. ఆరోగ్యానికి, ఆహ్లాదానికి దోహదపడే పార్కులను సంరక్షించుకోవడం, మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి పార్కులను ఎంతో మంచిగా చూసుకోవాలని వారు కోరారు.

## ప్రభుత్వ కార్యక్రమంలో వీధి రౌడిగా ప్రవర్తించిన కోమటిరెడ్డి

వార్త 2లో





## భద్రత ఏర్పాట్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

వార్త 8లో

# ప్రభుత్వ కార్యక్రమంలో వీధి రౌడిగా ప్రవర్తించిన కోమటిరెడ్డి

## కోమటిరెడ్డి చర్య ప్రజస్వామ్యానికి గొడ్డలిపెట్టు

## రాజ్యసభ సభ్యుడు బడుగు లింగయ్య యాదవ్



**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీ బడుగు లింగయ్య యాదవ్ జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గ్యారంటీలు అమలు ప్రశ్నించినందుకే దాడి.మంత్రి అనే సోయిలేకుండా జెడ్పి చైర్మన్ ను నిందించడం హేయమైన చర్య.ప్రోటోకాల్ వ్యక్తి పై పోలీసులను అడ్డం పెట్టుకుని అరాచకం చేశారుమాధవ రెడ్డి , ఉమా మాధవ రెడ్డి లాంటి మచ్చలేని నాయకులు కుటుంబానికి చెందిన వ్యక్తి పై ఇలాంటి చర్యా.కార్యకర్తలను రెచ్చగొట్టి పోలీసులతో ఏకమై గుండాయిజం చేస్తారా.ఎప్పుడు ఏం మాట్లాడతాడో తెలవకుండా ప్రవర్తిస్తున్న కోమటిరెడ్డి.ప్రతిపక్షాల పై నిరంకుశం ఏంటి ఆటవిక పాలనను తలపిస్తుందిమా పాలనలో ఇలాంటి చర్యలకు ఎప్పుడు పాల్పడలేదు.ఒల్లు దగ్గరపెట్టుకుని ప్రవర్తి ంచాలిమీ చర్యలు చూసి ప్రజలు నవ్వుకుంటు న్నారు. ప్రజా సేవకు రావాల్సిన వాళ్ళు దోచుకునేందుకు లంకెబిందెలు దోలాడుతున్నారు. ఇలాంటి చర్యల వల్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కి పరాభవం తప్పదు. అహంకారంతో వ్యవహరించడం కోమటిరెడ్డి మానుకోవాలి.మా నాయకులను అవమానిస్తే ప్రతి చర్య తప్పదు. జెడ్పి చైర్మన్ దీపికా మాట్లాడుతూ సందీప్ పై దాడిని ఖండిస్తున్నాం.రక్షణ కల్పించాల్సిన పోలీసులే దాడి చేస్తారా.హామీల పై ప్రశ్నించినందుకే ముమ్మాటికీ దాడి వ్యక్తిగతంగా దుర్భాశలాడటం తగదు.కాబినెట్ హెూదా వ్యక్తి పై దుర్మార్గంగా వ్యవహరించారు.50 రోజుకు కాక ముందే.దాడులకుదిగుతున్నారు.సందీప్ రెడ్డి కి మంత్రికోమటిరెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి ఈ యొక్క మీడియా సమావేశంలో బి ఆర్ఎస్ నాయకులు బి ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వర్లు సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ విమల శ్రీనివాస్ గౌడ్ ఉప్పల ఆనంద్ కోడి సైదులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ను కలిసిన చేర్యాల నూతన సీఐ శ్రీనివాస్



**చేర్యాల,జనవరి 30 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల సర్కిల్ నూతన సీఐ (సర్కిల్ ఇన్స్పెక్టర్ ) గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎల్. శ్రీనివాస్ మంగళవారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ నీ కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సిపి అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని సిఐ కి తెలిపారు.

# మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఛాంబర్ లో మెగా జాబ్ మేళా కు సంబంధించి పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ పటేల్ స్టేడియంలో చేపట్టబోయే మెగా జాబ్ మేళా ఉదయం 10 గంటల నుండి ప్రారంభం అవనున్నట్లు తెలిపారు. 65 కి పైగా కంపెనీలు ఈ మెగా జాబ్ మేళా లో భాగస్వామ్యం అవనున్నట్లు 5 వేలకు పైగా ఉద్యోగాలకు నియామకం చేసుకోనున్నట్లు నిరుద్యోగ యువతకు ఇది ఒక సువర్ణావకాశమని కలెక్టర్ అన్నారు.18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగి 10వ తరగతి ఇంటర్ బిఎ బిఎస్సి బికాం డిగ్రీ పీజీ అన్ని విభాగాల డిప్లొమా అన్ని విభాగాల బీఫార్మా అన్ని విభాగాల ఎంఫార్మా హెూటల్ మేనేజ్మెంట్ అన్ని విభాగాల డ్రైవర్స్ బిఇ బిటెక్ ఎంటెక్ అన్ని విభాగాల ఎంబీఏ ఎంసీఏ ఎంసీఎస్ అన్ని విభాగాల ఉత్తీర్ణత కలిగిన వారు ఈ మెగా జాబ్ మేళా లో పాల్గొనాలని ఆయన అన్నారు.వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని హెల్ప్ లైన్ నెంబర్లు 8886711991, 9642333668 సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ అదనపు పౌరసంబంధాల అధికారి వల్లోజి శ్రీనివాసరావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాస్విక్ ఫౌండేషన్ 2024 క్యాలెండర్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి ...

## చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గారిని కలిసి 2024 క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. గణతంత్ర దినోత్సవం రోజు ముఖ్యమంత్రి,ఖర్గే గారిని కలిసి అభినందించిన సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి సమయం చూసుకొని ఆఫీస్ కి వచ్చి కలవండి అని ఆహ్వానించడం జరిగింది. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు మంగళవారం రోజు ప్రత్యేకంగా కలిసి కొన్ని అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వాస్విక్ ఫౌండేషన్ చేస్తున్న సేవ కార్యక్రమాల గూర్చి సవివరంగా ముఖ్యమంత్రి గారికి వివరించడం జరిగింది. ముఖ్యమంత్రివర్యులు స్పందిస్తూ మీరు నిస్వార్థంగా చేస్తున్న సామాజిక హిత కార్యక్రమాలు ఎంతో గొప్పగా ఉన్నాయి అని అభినందించారు.మీలాంటి ఎన్జీవోస్ రాష్ట్రానికి చాలా అవసరం.ప్రజలు మాకు పట్టం కట్టారు.కానీ ప్రతి విషయం మీద మేము కొన్ని సందర్భాల్లో దృష్టి పెట్టలేకపోవచ్చు. అధికారికంగా అన్ని విషయాలు మాకు తెలియడానికి ఆలస్యం కావచ్చు. మీలాంటి ప్రజోపకారమైన పనులు చేసే వ్యక్తులకు స్థానికంగా ఉన్న సమస్యలు ప్రజల సాధకబాధకాలు ముందుగా తెలుస్తుంటాయి. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఒక వారధిలా పనిచేయటానికి మీలాంటి స్వచ్ఛంద సంస్థలు ఎంతో అవసరం.మీరు గమనించిన ప్రజల సమస్యలను పరిశీలించి మాకు తెలియజేయగలరని వాటిని వీలైనంత త్వరగా ఆ సమస్యలను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రివర్యులు చెప్పడం జరిగింది. అదేవిధంగా ఇప్పుడు ప్రస్తుతానికి ఫౌండేషన్ ద్వారా ఏం ప్రోగ్రామ్స్ చేస్తున్నారని అడగడంతో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకలకి ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నాం అని వివరించారు.సీఎం గారు స్పందిస్తూ చాలా వినూత్నమైన కార్యక్రమాలు చేస్తున్నారని అభినందించారు ఇలాగే వినూత్నమైన ఆచరణ యోగ్యమైన కార్యక్రమాల గూర్చి సలహాలు సూచనలు అందివ్వవలసిందిగా కోరారు. అందుకు ఫౌండేషన్ చైర్మన్ నరేష్ కుమార్ స్పందిస్తూ ప్రభుత్వానికి తన వంతుగా పూర్తి సహకారాన్ని అందిస్తూ ప్రజలకు అవసరమైన మంచి పనులు తమ ద్వారా చేయడం కోసం ప్రయత్నిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి ని కలిసినవారిలో ఫౌండేషన్ గౌరవ సలహాదారు గౌరవనీయులు 1971 ఇండోపాక్ యుద్ధ వీరులు శ్రీ శ్రీ శ్రీ చిలువెరు వెంకట అప్పారావు(ప్రభంజన్) కూడా ఉన్నారు.

# తలకొండపల్లి నూతన ఎస్సైగా బుధవారం బాధ్యతలు స్వీకరించనున్న ఎ శ్రీకాంత్

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల నూతన ఎస్సై ఎ శ్రీకాంత్ బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు తలకొండపల్లి మండల పరిధిలో ఇటీవల విధులు నిర్వహించిన ఎస్సై సిహెచ్ శ్రీను అత్తాపూర్ బదిలీపై వెళ్లారు అనంతరం జగద్గిరిగుట్టలో సెక్టర్ 3 ఎస్సైగా బాధ్యతలు నిర్వహించిన ఎ శ్రీకాంత్ తలకొండపల్లి మండలానికి బుధవారం రానున్నారు



# పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

**చేర్యాల,జనవరి 30 అక్షిత ప్రతినిధి:**

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం చేర్యాల పట్టణ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు,కౌన్సిలర్ తుమ్మలపల్లి లీల సంజీవులు, సీనియర్ నాయకులు పుర్మా ఆగం రెడ్డి,ఉట్లపల్లి శ్రీనివాస్, వెలుగుల మల్లేశం, శ్రీనివాస్, కాటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఒక్క నిమిషం కూడా టైం వేస్ట్ చేయొద్దు ...ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**అక్షితన్యూస్ ఘట్కేసర్ సోమవారం 30**



మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ అంకుషాపూర్ గ్రామంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ డిగ్రీ కాలేజీలో సెవెంత్ స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 2024 లో ముగింపు కార్యక్రమంలో సోమవారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు మల్లారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు గెలిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక్క క్షణం కూడా టైం వేస్ట్ చేయొద్దని విద్యార్థుల భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని అయినా అన్నారు ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మండల్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అంకుషాపూర్ ఎంపీటీసీ శోభ తదితరులు పాల్గొన్నారు..

# ఖమ్మంలో ఆకట్టుకుంటున్న ఎగ్జిబిషన్











**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం బోనకల్ రోడ్డులోని శ్రీ లక్ష్మి గార్డెన్ పక్కన ఏర్పాటు చేసిన న్యూ లక్కీ ట్రైడ్ ఫెయర్ ఎగ్జిబిషన్ అందరిని ఆకట్టుకుంటోంది. చిన్నారులతో కలిసి తల్లిదండ్రులు చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు.దింతో ప్రతి రోజు వీక్షకులతో కళకళలాడుతుంది. ఈ ఎగ్జిబిషన్ లో రోబోటిక్ జంతువులు పక్షులు నెమలి ఏనుగులు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి.80 అడుగుల జెయింట్ వీల్ కొలంబస్ బ్రేక్ డాన్స్ సూపర్ డ్రాగన్ ట్రైన్ డేవిల్ హౌస్ వంద అడుగుల టవర్ వాటర్ బోట్ బేబీ కార్ రిమోట్ కారు వంటీ 30 ఐటమ్స్ తో పాటు రెడిమెడ్ గార్మెంట్స్ బ్యాంగిల్స్ పింగాణీ ఐటమ్స్ తినుబండారములు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు రమేష్ మేనేజర్ సురేష్ లు తెలిపారు.ఖమ్మం నగర చూట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు ఎగ్జిబిషన్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆల్ ట్రేడ్ యూనియన్ సమ్మె నోటీసు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

దేశంలో బీజేపీ ప్రభుత్వం కార్మికుల పట్ల , రైతుల పట్ల, సామాన్య ప్రజలపై హక్కుల ఉల్లంఘన గత 10 సంవత్సరాల నుండి యథేచ్ఛగా కొనసాగిస్తోంది. దీనికి నిరసనగా దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈ నెల 16 - ఫిబ్రవరి-2024 న సమ్మె జరపాలని పిలుపునిచ్చింది. అందులో భాగంగా వరంగల్ గ్రైన్ మార్కెట్ చైర్మన్ గారికి సమ్మె నోటీస్ అన్ని కార్మికుల సంఘాలు కలిసి ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా కార్మికులు, సామాన్య ప్రజలు, రైతులు ఈ నెల 16న జరుగు సమ్మెను విజయవంతం చేయాలని కోరుతున్నాము . ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ముక్కెర . రామ స్వామి గంగుల దయాకర్, గన్నారపు . రమేష్ , పుల్లా. రమేష్ జగదీశ్వర్ ఖాసిమ్ బీడీకార్మిక యూనియన్ నాయకులు , జ్ఞానేందర్ చెన్న కేశవులు ఏక్ . సుధాకర్ ,పాషా తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే

**అక్షిత, చిట్యాల:**

నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాలు పెంపొందించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలో ఐదు లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు, వట్టిమర్తిలో పది లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు, వెంబాయిలో 10 లక్షలు తో నిర్మించనున్న సిసి రోడ్డు, తాళ్ల వెల్లంలలో 10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు, బోయగుబ్బ, మొగిలిదోరి గ్రామాల్లో పదిలక్షలతో నిర్మించనున్న కల్వర్టుల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనకు భిన్నంగా రాష్ట్రంలో అభివృద్దే ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ త్వరితగతిన అమలు చేసేందుకు సీఎం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాడన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అవినీతి తప్ప అభివృద్ధి జరగలేదని, ఆ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కీం లన్నింటిలో స్కాం లే జరిగాయన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులపై ప్రజలకు విశ్వాసం పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో వట్టిమర్తి సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి, వనీపాకల సర్పంచ్ మేడి లింగమ్మ నరసింహ, వేంభాయ్ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, తాళ్ల వెల్లంల సర్పంచ్ జనగాం రవీందర్, బోయగుబ్బ సర్పంచ్ సామిడి మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాట%శీ% వెంకటేశం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, తదితరులు పాల్గొన్నారు..



# శేరిలింగంపల్లి పరిధిలోని వివిధ కాలనీలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చెట్ల నరికివేత సందర్భంగా బుధవారం రోజు 11కేవీ ఫీడర్ పరిధిలోని జేపీ నగర్ ఫీడర్ మదీనగూడ సబ్ స్టేషన్ జేపీఎన్ నగర్ కాలనీ, నాగార్జున ఎన్క్లేవ్ ప్రాంతాల్లో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు, మియాపూర్ ఫీడర్ మదీనగూడ సబ్ స్టేషన్ లేక్ వ్యూ ఎన్క్లేవ్, రాయ్ అపార్ట్మెంట్స్, సత్య కళ్యాణి అపార్ట్మెంట్, ఆర్ బి ఆర్ కాంప్లెక్స్, మియాపూర్ ఎక్స్ రోడ్స్, బాలాజీ నగర్, ఆర్ వి అవనీంద్ర అపార్ట్మెంట్స్ ప్రాంతాల్లో విద్యుత్ ను నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**ఖాజాగూడ ఫీడర్ పరిధిలో...**

33/11కెవి ల్యాంకో సబ్ స్టేషన్ నిర్వహణ కారణంగా కాజగూడ, గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్స్, హెచ్. ఎం. డి. ఏ అండ్ హెచ్. జి. సి. ఎల్, ఎస్. ఎస్ ఇన్ఫ్రా, సాయి ఐశ్వర్య లేఅవుట్, సాయి వైభవ్ కాలనీ, ఓక్రిడ్జ్ స్కూల్, చిత్రపురి కాలనీ, ఎం. ఐ. జి, హెచ్. ఐ. జి, ఎల్. ఐ. జి, లాంకో టవర్స్, అంకురా హాస్పిటల్ ప్రాంతాల్లో బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ ను నిలిపి వేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**లింగంపల్లి, చందానగర్ ప్రాంతాల్లో....**

చెట్ల కొమ్మలను కత్తిరించడం మరియు ఫీడర్ నిర్వహణ పనుల కారణంగా 11కేవీ పరిధిలోని వెజ్ మార్కెట్, లింగంపల్లి మటన్ మార్కెట్, పోలీస్ క్వార్టర్స్, కానుకుంట, కూరగాయల మార్కెట్, ఎస్. ఎం. లేఅవుట్ ప్రాంతాల్లో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు,11కెవి చందానగర్ హుడా కాలనీ ఫీడర్ పరిధిలోని చందానగర్ హుడా కాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు.

# మార్నింగ్ వాకింగ్ లోభాగంగా ప్రశాంత్ నగర్ కాలనీ సమస్యలు తెలుసుకున్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి





**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

మంగళవారం మార్నింగ్ వాక్ లో బాగంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ నందు కాలనీ వాసులచే కలిసి పలు సమస్యలను తెలుసుకున్నారు. దానిలో భాగంగా పలు సమస్యలను సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు .ప్రధానంగా నూతన యూ.జీ.డి.డ్రైన్స్ మరమ్మతుల నిర్మాణం చేపట్టాలని కోరారు.అలాగే పార్క్ నందు ఓపెన్ జిమ్ ఎర్పాటు చేయాలని,కొన్ని అంతర్గత కాలనీ నందు సీ.సీ.రోడ్లు దెబ్బతినడం జరిగింది అని తెలిపారు.వాటిని మరమ్మతులు చేయాలని తెలిపారు. అలాగే దాదాపు 25 మ్యాన్ హెూల్స్ కుంగిపోవడం జరిగింది అని వాటి యొక్క ఎత్తు పెంచి నూతన నిర్మాణం చేపట్టాలని కోరారు. దానిలో భాగంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అతి త్వరలో ఓపెన్ జిమ్ ఎర్పాటు చేస్తామని తెలిపారు .అలాగే యూ.జీ.డి. వ్యవస్థ మెరుగుపరచడం జరుగుతుంది అని తెలిపారు.దెబ్బతిన్న రోడ్డును మరమ్మతులు చేస్తామని,మ్యాన్ హెూల్స్ మరమ్మతుల కోసం అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు .అలాగే మహిళా భవనం కోసం స్లాబ్ వేయడం జరిగింది అని రాబోయే రోజుల్లో మహిళా భవనం నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నా యొక్క కృషి ఎప్పటికి ఉంటుంది అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ భారస అధ్యక్షులు చింతల రవికుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్,ఖైసర్,వేములయ్య గౌడ్,పీ.వీ.రావు ,సంతోష్,క్రాంతి కాలనీ అధ్యక్షులు బాలాజీనాథ్,సెక్రటరీ కరుణాకర్ రెడ్డి, కోశాధికారి అంజయ్య యాదవ్, ఉపాదక్షులు కృష్ణ రెడ్డి, జాయింట్ సెక్రటరీ బాబు,సభ్యులు గోవర్ధన్,మూర్తి,రవికాంత్, జానకి రాములు ,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దైవభక్తి చాటుకున్న శివకుమార్ గౌడ్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని సామాజిక సేవాకర్త కోడూరిశివకుమార్ గౌడ్ కొన్నే గ్రామంలో పద్మశాలి ఆరాధ్య దైవం భక్త మార్కండేయ స్వామి ఆలయానికి కుమారస్వామి విగ్రహాన్ని ఆలయ పూజారి కుందారపు విష్ణుమూర్తికివిరాళంగా అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి దైవ కార్యక్రమాలు చేయడం తనకి ఎంతో ఆనందాన్నిస్తుంది అన్నారు.

## నీటి చార్జీలను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీకి సహకరించగలరు

**చేర్యాల,జనవరి 30 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మున్సిపల్ పట్టణ లోని ప్రజలు నీటి చార్జీలను చెల్లించని వారు తక్షణమే చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నీటి చార్జీలకు సంబంధించిన నోటీసులు ఇప్పటికే జారీ చేయడం జరిగిందని, నీటి చార్జీలను సకాలంలో చెల్లించి మీకు అందించే సేవలకు గాను మున్సిపాలిటీకి సహకరించగలరని అన్నారు. నీటి చార్జీలను కట్ట లేనియెడల నీటి సరఫరా నిలిపివేయడంతో పాటు వారిపై తెలంగాణ మునిసిపాలిటీల చట్టం 2019 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పట్టణ ప్రజలకు పత్రికా ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజి కార్పొరేటర్ ముద్దగోని ప్రసన్న రామ్మోహన్ గౌడ్



**వనస్థలిపురం, అక్షర ప్రతినిధి**

జాతి పిత మహాత్మా గాంధీ 76 వ వర్ధంతి సందర్భంగా బిఎన్ రెడ్డి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మిప్రసన్న రాంమోహన్ గౌడ్ విజయపురి కాలని ఫేస్ -1 లొ మహాత్మా గాంధీ విగ్రహనికి పూలమాల వేసీ ఘణంగా నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమం లొ కాలని అద్యక్షులు వెంకట్ రెడ్డి ,సాయిరాం ,విష్ణువర్ధన్ ,ప్రసాద్ రావు ,మోహన్ ,చౌహన్ ,నరేష్ ,ధర్మయ్య ,తదితరులు పాల్గొన్నారు .

# తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల మహాసభను జయప్రదం చేయండి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల మహాసభ ఫిబ్రవరి 5 న ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాలులో జరగనుందని ఈ సభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్. హసన్ జిల్లా అధ్యక్షుడు షేక్. హసన్ వ్యవస్థాకులు షేక్ నజీరుద్దీన్ జిల్లా కార్యదర్శి షేక్ జానీమియా పిలుపునిచ్చారు. మంగళవారం సంఘం కార్యాలయంలో సంఘం పదవ మహాసభ పై నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.ఈ సభకు డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఫిబ్రవరి 5 న జరగనున్న పదవ మహాసభ సందర్భంగా నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కూడా ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు తోటికుంట్ల ఖాసీం ఇమామ్ ఇషాక్ సోందుమియా ఆశ చాంద్ పాషా హుస్సేన్ మియా నజీర్ మదార్ సాహెబ్ షరీఫ్ మన్సూర్ అలీ నబీ పాషా అహ్మద్ సైదా మహమ్మద్ నాగుల్ మీరా పాల్గొన్నారు.



# గంగా నగర్ లో సిసి రోడ్డు శంకుస్థాపన

### మంత్రి ఉత్తమ్ సహకారంతోనే గ్రామ అభివృద్ధి

### సర్పంచ్ విజయ సీతారాం రెడ్డి .

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



కల్మలచెరువు గ్రామ పరిధిలోని గంగ నగర్ లో ఈరోజు సిసి రోడ్లకు శంకుస్థాపన గ్రామ సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాం రెడ్డి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతోనే నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నట్టే విజయ్, మాజీ జడ్పీటీసీ బచ్చలకూరి మట్టయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల యోహాన్, వార్డ్ నెంబర్లు ప్రేమ్, నాగేష్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే కృష్ణా రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బచ్చలకూరి కృష్ణ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల సత్యనారాయణ రెడ్డి, అదిరెడ్డి, నట్టె జానకయ్య, నట్టే నర్సయ్య, నట్టే రవి, సత్యం, సంజీవ్ రెడ్డి, సైదిరెడ్డి, శేఖర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, వాసురెడ్డి, మహేష్ రెడ్డి, నట్టే సైదయ్య, లింగయ్య, ఎలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండ సురేఖను కలిసిన జిటిడియు టిఎస్ రాష్ట్ర బాధ్యులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వ ఉపాధ్యాయ డాక్టరేట్ యూనియన్ బాధ్యులు మంగళవారం మంత్రి పేషీలో కలిసి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ సుమారు 25 సంవత్సరాల అనుభవం కలిగి ఉన్నత విద్య అర్హతలైన పిహెచ్డి పొందిన జి టి డి యు సభ్యులు ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలో మరియు డైట్ ఎస్సీ ఈఆర్టి వంటి సంస్థలలో వారి సేవలను వినియోగించుకోవాలని మంత్రి నీ కోరారు. ఈ సందర్భంగా జి టి డి యు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొమ్మర కుమారస్వామి మాట్లాడుతూ కాంట్రాక్టు లెక్చరర్స్ ను రెగ్యులరైజ్ చేసిన సంగతి విధితమే. అదేవిధంగా విద్య వ్యవస్థను పటిష్టం చేయడం కోసం ప్రభుత్వ ఉపాధ్యాయులైన మా సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడదని తెలిపారు దీనికి స్పందించిన మంత్రి కొండ సురేఖ మీ న్యాయమైన అంశాన్ని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ సత్యం డాక్టర్ మలహల్రావు డాక్టర్ బి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా వాణి ని బలంగా వినిపించాం : ఎంపీ నామ నాగేశ్వరరావు

### -విభజన హామీలు అమలు చేయాలి

### -అఖిల పక్ష సమావేశం లో బీఆర్ఎస్ పార్లమెంటరీ నేత కేశవరావు, లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఈ నెల 31వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం న్యూఢిల్లీలోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలో కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ తరపున పార్టీ పార్లమెంటరీ నేత కే. కేశవరావు లోక్ సభా పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేయడంతో పాటు తెలంగాణా కు సంబంధించిన పెండింగ్ అంశాలపై గళం విప్పారు. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ విభజన హామీలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. కేంద్రం వద్ద ఎన్నో పెండింగ్ సమస్యలున్నాయని వాటిపై ప్రతి లోక్ సభ సమావేశాల్లో ను ప్రస్తావించి తెలంగాణా వాణిని ఎంతో బలంగా వినిపించామని చెప్పారు. బయ్యారం ఉక్కు కర్మాగారం ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పెండింగ్ నిధులు ప్రాజెక్టులు తదితర అన్ని పెండింగ్ అంశాలపై పెద్ద ఎత్తున పోరాటం చేశామని నామ తెలిపారు. ఈ చివరి సమావేశాల్లో కూడా పెండింగ్ సమస్యలపై తమ గళాన్ని మరింత బలంగా వినిపిస్తామని నామ నాగేశ్వరరావు కేశవరావు స్పష్టం చేశారు.



## మహాత్ముని ఆశయ సాధనకు కృషి చేయాలి : పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్ర రెడ్డి




**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధనకు కృషి చేయాలని కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని రోడ్ నెంబర్ 7 లోని కార్యాలయం వద్ద గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షులు చంద్ర రెడ్డి తో పాటుగా ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి , కోశాధికారి నరసింహులు ముదిరాజ్ , ఆనంతరాములు, ధర్మారావు, రామకృష్ణ రెడ్డి, హనుమంత్ రెడ్డి. మొగుళ్ల కనకా రెడ్డి, శేఖర్ రెడ్డి ,నర్సిరెడ్డి, అశోక్ , కేశవులు , తిరుపతిరెడ్డి , జగన్మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, డాక్టర్ శేఖర్ రెడ్డి ,మహేందర్ , బాల్రెడ్డి ,మాధవరెడ్డి ,వెంకటరెడ్డి , ,రాము ఆర్ట్స్ ,రాము , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు రిజర్వాయర్ తో పాటు ఎడమకాల్వ పరిధిలోని అన్ని చెర్వులు, కుంటలకు సాగర్ నీటిని విడుదల చేయాలి.

**గరిడేపల్లి అక్షిత న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం పాలేరు రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయటం చాలా సంతోషం అని అలాగే, ఎండిపోతున్న పంటలను కాపాడాల్సిన భాద్యత కూడా ప్రభుత్వం పై వున్నదని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఈరోజు గరిడేపల్లి తహసీల్దార్ కార్యాలయం లో సాగర్ ఆయకట్టు పరిదిలోని అన్ని మేజర్ల కు నీళ్లు ఇవ్వాలని, అలాగే ఎడమ కాల్వ పరిధిలోని అన్ని చెర్వులు, కుంటలు నింపాలని ప్రభుత్వాన్ని కోరుచు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు లో నీళ్లు వస్తాయానే ఆశతో వేలాది ఎకరాలలో నాట్లు వేసినారని, రెండు నెలల పైరు అయిందని, పెట్టుబడులు కూడా పూర్తి అయినాయని, ఇప్పుడు బావులు ఎండిపోయి బోర్లు తగ్గి, వేసిన పంటలు ఎండిపోతుంటే రైతులు దిక్కు తోచని స్థితిలో వున్నారని ఒక్క తడికి నీళ్లు ఇస్తే రైతులు బయట పడతారని, సాగర్ నీటిని వెంటనే అన్ని మేజర్లకు ఇవ్వాలని, అలాగే అన్ని చెర్వులు కుంటలను సాగర్ నీటితో నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య ఏ ఐ వై ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు పంగ సైదులు, మెండే లింగరాజు, అంబటి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ లు చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుంది..

**-5సంవత్సరాల పిరియడ్ స్వర్ణ యుగం**

**-నర్మెట ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం**

**-పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**జనగామ/ నర్మెట/ అక్షిత ప్రతినిధి:**





సర్పంచ్ లు చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుంది..మీ అందరికి 5సంవత్సరాల పిరియడ్ స్వర్ణయుగమనిజనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం జనగామ నియోజకవర్గం నర్మెట మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలో ఎంపీపీ గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం లో ముఖ్యఅతిధిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు సర్పంచ్ లు, ఎంపీటీసీ లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లా మాట్లాడారు..

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ..

-గ్రామాలు, తండాలలో పనులు అద్భుతంగా జరిగాయి.స్వతంత్ర భారతదేశంలో ఎక్కువగా పనిచేసింది అంటే ఇప్పుడున్నా సర్పంచ్ లే...రాజకీయాలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలను పేదవారికి అందచేశారు..పైసాలు ఉన్నా లేకున్నా పట్టు విడవకుండా అభివృద్ధి పనులు చేశారు..ప్రతి గ్రామంలో మీరు చేసిన అభివృద్ధి పనులు చరిత్రలో నిలుస్తాయి..గ్రామంలో సేవా చేయాలనీ తపనతో రాజకీయాలకు వస్తారు..గ్రామాల్లో పార్టీనీ చూడరు..కేవలం నాయకుడి వ్యక్తిత్వం గుణాన్ని మాత్రమే చూస్తారు.70ఏళ్ల నుంచి పనులు ఇప్పుడు చేశారు..దానిలో సంతృప్తి ఉంటుంది..మీ అందరూ 5ఇయర్స్ కూడా ఎన్నిక కావాలని కోరుకుంటున్నా..పనిచేసె అధికారుల సహాయంతో ప్రభుత్వ నిధులతో మీఅందరి చిత్తశుద్ధితో అభివృద్ధి పనులు చేసుకోగలిగం.. అందరికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నా..గ్రామాల్లో మిగిలిన పనులు ఏమి ఉన్నా నేను మీ ప్రతినిధిగా ఉంటూ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటా.. సర్పంచుల పదవీకాలం పూర్తి కానుండడంతో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్లను శాలువాతో సన్మానం చేసి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు జడ్పిటిసి, సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన బండి రమేష్.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ వన్ గాంధీ విగ్రహం వద్ద పూలమాలవేసి నివాళులర్పించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ అహింసావాదంతో వలసవాదుల చెర నుండి అఖండ భారతవనికి స్వేచ్ఛ స్వతంత్రాన్ని అందించి ప్రపంచానికి నూతన పోరాట మార్గాన్ని చూపిన శాంతి దూత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సందేశం ఇవ్వడం జరిగింది.గాంధీ స్మృతికి ఘన నివాళులు అర్పించిన టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం,బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రతాపరెడ్డి, ప్రవీణ్ కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్, కృష్ణా రాజ్ పుత్ బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్, రంగస్వామి, శివ చౌదరి, ఫణి కుమార్, ప్రకాష్, నరసింహ యాదవ్,రజిత, మారుతి అంజలి, సంధ్య, జ్యోతి, వాణి, జోజమ్మ, భారతమ్మ, కర్రెమ్మ ఇతర కార్యకర్తలు పాల్గొని గాంధీ విగ్రహానికి నివాళులర్పించడం జరిగింది.

# విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.. ఎమ్మెల్యే కృష్ణారావు.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తిస్థాయిలో సహకరించి తన విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం వడ్డేపల్లి ఎంక్లేవ్ లో భగవాన్ స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు పిఎస్ఆర్కే భగవాన్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో తనపై అభిమానంతో ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో సహకరించడం వల్లే భారీ మెజార్టీతో మూడోసారి విజయం సాధించానని చెప్పారు. తనను నమ్మిన నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవ చేస్తానన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆలివ్ సీట్స్ అధినేత దొర రాజు, ఆంధ్ర బ్యాంకు మాజీ డైరెక్టర్ పరస పరమేశ్వరరావు, రిటైర్డ్ ఎస్పీ అడ్డారా వెంకటరత్నం, నూకల సరఫరావ్ నాయుడు, డాక్టర్ మదన్మోహన్రావు, నాగేశ్వరరావు, వై ఈశ్వర్ రెడ్డి, బిల్డర్ సుదర్శన్ రావు, హైకోర్టు లాయర్ కృష్ణ, జగదీష్, రాజా, పున్నారావు, సత్తిబాబు, ఎం వి రావు, కాశీ, చీడేల శ్రీనివాసరావు భాస్కరరావు, సాంబశివరావు, చందు శ్రీనివాస్, ఆటవర్తి సుధాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ హక్కుల పై అవగాహన సదస్సు : తహసిల్దార్ విశాలాక్షి



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఎస్సీ ఎస్టీ హక్కుల పై అవగాహన సదస్సును బేడ బుడగ జంగాల కాలనీలో బచ్చన్నపేట మండల తాహసిల్దార్ విశాలాక్షి ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ విశాలాక్షి మాట్లాడుతూబేడ బుడగ జంగాల కాలనీలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం గురించి వివరించారు. మీకు స్థానికంగా ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా మా దృష్టికి తీసుకురావాలని వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని భరోసా ఇచ్చారు. అంటరానితనం నిర్మూలించబడింది అన్నారు.ప్రతి ఒక్కరూ తమ కుటుంబంలోని పిల్లలను చదివించుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంటుందన్నారు. కుల మత తర్వాత మా బేధం లేకుండా అందరూ సమానమేనని రాజ్యాంగం చెబుతున్న విషయాలను అందరూ తెలుసుకోవాలని అన్నారు. ప్రభుత్వాలు అనగారిన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని వాటిని వినియోగించుకోవాలని తమ వంతు పూర్తి సహాయ సహకారాలు వారికి ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిటి కాసీం, ఆర్ ఐ శ్రీనివాస్, సర్పంచ్ పర్వతం మధు ప్రసాద్, కార్యదర్శి కవిత, అంగన్వాడి టీచర్లు, బేడ బుడగ జంగాల నాయకులు సిరిపాటి రామదాసు, చింతల వెంకటయ్య, సిరి పాటీ అరుణ్ కుమార్, పోచయ్య, ఐలయ్య, యాదగిరి, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రోత్సవాలకు మంత్రి కొండా సురేఖ ను ఆహ్వానించిన అర్చకులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా రామన్నపేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 13 నుంచి 18 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని ఆహ్వానించిన ఆలయ అర్చకులు పరాశరం శ్రీనివాసాచార్యులు, ఈవో ఎలపాటి రత్నాకర్ రెడ్డి తదితరులు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రి కి స్వామి వారి శేష వస్త్రాలు సమర్పించి, ప్రసాదం అందించి, ఆశీర్వచనాలు అందించారు.కార్యక్రమం లో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మండల పరిధిలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న కడ్తాల్ జెడ్పిటిసి దశరథ్ నాయక్





కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :

కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన పాలకమండలి సభ్యులను గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ సన్మానించారు. రేపటితో వారి పదవీకాలం ముగించనున్నడంతో సర్పంచ్ తో సహా పాలక మండల సభ్యులను పూలమాల శాలువాతో సన్మానించారు. తెలంగాణ ప్రభుత్వంలో నూతనంగా ఏర్పడిన కడ్తాల్ మండలం అభివృద్ధిలో దూసుకుపోయిందని అన్నారు. సమిష్టి కృషి వల్ల నూతన మండలాన్ని డెవలప్ చేసుకున్నామని తెలిపారు. మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు జెడ్పిటిసిని శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామంలో నిన్న సాయంత్రం మృతి చెందిన బత్తోజీ భిక్షపతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తదుపరి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్ సర్పంచులు లక్ష్మీ నరసింహ రెడ్డి సుగుణ సాయిలు రైతు కోఆర్డినేటర్ వీరయ్య ఉపసర్పంచ్లు రామకృష్ణ ముత్యాలు ఐక్యవేదిక అధ్యక్షులు రాఘవేందర్ వార్డు సభ్యులు బిసి అధ్యక్షులు వెంకటేష్ నాయకులు చందోజీ శ్రీను నాయకులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న గాంధీ విగ్రహం స్థానంలో నూతన విగ్రహం ఏర్పాటు చేస్తాం

### మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి



సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:

మహాత్మా గాంధీ జీవిత చరిత్ర ను పాఠ్యాంశాలుగా చేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి తెలియజేస్తానని సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. గాంధిజి కలలుగన్న గ్రామ స్వరాజ్యం, రామ రాజ్యం సాధన దిశగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి 76 వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు ఆధ్వర్యంలో ఎంజి రోడ్ లోని గాంధి విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమం లో మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి గా పనిచేసిన సమయంలో పిఎమ్ రోజ్ గార్ యోజన పథకం ద్వారా నేరుగా గ్రామ పంచాయతీకి నిధులు అదేవిధంగా పథకాలు రూపొందించి అమలు చేశారని అన్నారు. సూర్యాపేట పట్టణంలోని గాంధి పార్క్ నందు మహాత్మా గాంధీ మ్యూజియం ఏర్పాటు తో పాటు, గాంధి ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎంజి రోడ్ లోని గాంధి విగ్రహం దెబ్బతిన్నందున నూతన విగ్రహాన్ని గాంధి జయంతి అక్టోబర్ 2 వ తేది లోపు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మీలా వంశి, మహిళా సంఘం అధ్యక్షురాలు గుండా శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, ఆర్యవైశ్య నాయకులు బండారు రాజా, మీలా వాసుదేవ్, పయిడిమర్రి కేశవులు, దేవరశెట్టి సత్యనారాయణ, బ్రహ్మాండ్లపల్లి మురళి, కలకోట లక్ష్మయ్య, గుండా రమేష్, గుండా శ్రీధర్ , వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి...



జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోభారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి అధ్యక్షతన భువనగిరి పార్లమెంటు విస్తారక్ శ్రావణ్ ఆధ్వర్యంలో గావ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమ సమావేశం నవంబరు ఒకటి 2020 వరకు డిగ్రీ మూడో సంవత్సరం పూర్తి అయిన ప్రతి ఒక్కరు,ఇదివరకు ఓటు వేసిన ప్రతీ ఒక్కరూ కూడా ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం, ఎమ్మెల్సీ పట్టబద్దుల ఎన్నికలకు ఓటర్ నమోదు చేసుకోవాల్సిందిగా సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి,మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, బిజీ వైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, ఉపాధ్యక్షులు పెండెం నాగేష్, రావుల శ్రీకాంత్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ బేజాడి సిద్దులు, జలేందర్,నారాయణ, రమేష్, నర్సింహులు, శ్రీకాంత్,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ నూతన కమిటీ

సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:

సూర్యాపేట పట్టణ కేంద్రలోని మంగళవారం.మన్నా చర్చ్ నందు సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ నూతన కమిటీనీ లి గౌరవ అధ్యక్షులు లిబిషప్ సి. హెచ్. సాల్మన్ రాజు, బిషప్ దుర్గం ప్రభాకర్, రెవ. యం. హాజర్య,మరియు గౌరవ సలహా దారులు రెవ. డా. రెమడాల రూబెన్,రెవ.బొక్క ఏలీయా రాజు ,పాస్టర్ రాజబాబు ఆధ్వర్యంలో రెవ. డా. పి. జాన్ మార్క్ అధ్యక్షతన ఏకగ్రీవంగా నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా రెవ. డా. జలగం జేమ్స్ ఉపాధ్యక్షులు :పాల్వాయి కోర్నెలి, మామిడి క్రిష్టాఫర్ ,ప్రధాన కార్యదర్శి :బానోత్ సామెల్సహా కార్యదర్శి :ఆర్. మోజెస్, మిద్దె నతనియెల్,కోశాధికారి :శాగా యాకోబు,వర్కింగ్ ప్రెసిడెంట్ :బొజ్జ ప్రశాంత్ కుమార్, కో –కన్వీనర్ సైదా నాయక్ లను ఎన్నుకోవడం జరిగిందనీ. ఎన్నుకోబడిన నూతన కమిటీ కొరకు ప్రత్యేకంగా ప్రార్థించి అనంతరం శాలువాలతో వారిని ఘనంగా సత్కారించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో దాదాపు 100 మంది పాస్టర్స్ పట్టణ మరియు మండలాల వారీగా నియోజకవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ.డా జలగం జేమ్స్ మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిప్ సభ్యులందరిని కలుపుకొని సంఘ అభివృద్ధికీ పాటుపడతనని,గతంలో ఆత్మకూర్ (యస్ ) అధ్యక్షులుగా, వర్కింగ్ ప్రెసిడెంట్ గా, గౌరవ సలహాదారులుగా, గౌరవ అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం ఉందని అన్నారు.అలాగే నా ఎన్నికకు సహకరించిన పాస్టర్స్ అందరికి మరియు కార్య వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు బిషప్ సి. హెచ్. సాల్మాన్ రాజు మాట్లాడుతూ అతిత్వరలో మిగతా కమిటీలను కూడా నాలుగు మండలాలతో సమన్వయము చేసి పూర్తిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రెవ. ఐ. గాబ్రియేల్,పట్టణ ప్రధాన కార్యదర్శి దారావత్ లాకు నాయక్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లు జాన్ పాల్, పట్టణ కోశాధికారి రెవ.ఆర్. స్పర్జన్ రాజు,పట్టణ కన్వీనర్ వి.పిలిఫ్,పాస్టర్ కుర్ర అపోలో,పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్, పాస్టర్ కొండేటి లాజర్,ఆత్మకూర్( యస్ )మండల అధ్యక్షులు రెవ. డా. గుంటూరు శాంత్తయ్య,రూరల్ అధ్యక్షులు రెవ.యల్క ప్రభాకర్,రెవ. క్రిష్టఫర్ ఎర్పుల, ఆత్మకూర్ (యస్ ) వర్కింగ్ ప్రెసిడెంట్ టి. కిరణ్ బాబు, సీనియర్ పాస్టర్ రెవ. పి. వి. బోయాజ్, రెవ. డా. పి. మార్క్, బానోత్ సుధాకర్, సీనియర్ పాస్టర్ వి.విజయరాజు,కొమ్ము హెూసన్నా, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ ను సన్మానించిన సంఘ నాయకులు

సూర్యాపేట / అక్షిత ప్రతినిధి:

జిల్లా అభివృద్దే లక్ష్యంగా ఉద్యోగులు ఐక్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని గత శాసన సభా ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించినందుకు ఇటీవల రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ను జిల్లా %అస్త్రశీం% అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె జానిమియా, దున్న శ్యామ్ పూల గుచ్ఛాలు, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంతరావు, ఆకాష్, శ్రీనాథ్, శేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట మునిసిపాలిటీ లో చైర్మెన్ సహా కౌన్సిలర్ల రాజీనామా

**వరంగల్, అక్షిత బ్యూరో**

వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపాలిటీలో వైట్కస్ చైర్మన్ తో సహ 14 మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి ముకుమ్మడి గా రాజీనామా చేశారు.మరో రెండు రోజుల తర్వాత పదవులకు రాజీనామా చేస్తామని మీడియా సమావేశం లో ప్రకటించారు.కౌన్సిలర్స్ పట్ల మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వైఖరి నచ్చక పార్టీ కి రాజీనామా చేస్తున్నట్లు వెల్లదించారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు.

**సిద్దిపేట అక్షిత న్యూస్.**



సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది, ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ మాట్లాడుతూ సత్యం,అహింస అనే ఆదర్శాలను ఆయుధాలుగా చేసుకున్న మహనీయుని జీవితం సందేశం మాత్రమే కాదు మనందరికి దిక్సూచి అన్నారు, అదేవిధంగా అహింసవాదంతో వలసదాడుల చేరనుండి అఖండ భారతవానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యన్ని అందించి పోరాట మార్గాన్ని చూపిన శాంతి దూత జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు, ఈ కార్యక్రమంలో మార్క సతీష్ గౌడ్ దాసరి రాజు గయాజుద్దీన్ దాస అంజయ్యసంపత్ రాకేష్ రాకేష్ రెడ్డి నజ్జు బైరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మనువాద మతోన్మాదం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మోడీ బిజెపి ప్రభుత్వ పాలనలో దేశ ప్రజాస్వామ్యం,వ్యక్తి స్వేచ్ఛ, హక్కులు పెను ప్రమాదంలో ఉన్నాయని, ఎన్నికల లబ్ధి కోసం ఫాసిజాన్ని రెచ్చగొడుతూ మళ్లీ అధికారాన్ని చేపట్టేందుకు బిజెపి మోడీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (సిసిసి) పిలుపుమేరకు ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో 'ముంచుకొస్తున్న మతోన్మాద మనువాద ముప్పు-లౌకిక శక్తుల పాత్ర' అనే అంశంపై స్థానిక ఓంకార్ భవన్ లో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ అధ్యక్షతన జరిగింది. దీనికి విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐఎఫ్డివై రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రవి, ఏఐకెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబూరావు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర బాధ్యులు నాగెల్లి కొమురయ్య బిఎల్ఎఫ్ వరంగల్ తూర్పు కన్వీనర్ ఐతం నాగేష్ ఏఐసిటియు జిల్లా నాయకుడు ఎగ్గని మల్లికార్జున్ యువజన సంఘం నగర నాయకుడు పరిమళ గోవర్ధన్ రాజు ఏఐఎఫ్డిడబ్ల్యు నగర నాయకులు అన్నెబోయిన ప్రేమలత అంగడి అనుష ఓరి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# భద్రత ఏర్పాట్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో భాగంగా రోడ్లు,భవనాలు, పోలీస్, కుడా, మున్సిపల్ కార్పొరేషన్, నేషనల్ హైవేస్, రవాణా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సీక్తా పట్నాయక్ మాట్లాడుతూ రోడ్లు మరమ్మతులు , సైన్ బోర్డుల ఏర్పాటు పనులను ఫిబ్రవరి 10వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. కటాక్ష పూర్ వరకు రోడ్డు మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంతోపాటు జిల్లాకు సంబంధించిన అన్ని రహదారులు బాగుండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కల్వర్టులు, ఇరుకైన వంతెనల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లు భవనాలు, నేషనల్ హైవేస్, మున్సిపల్, కుడా, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఫిబ్రవరి 21 నుండి 24వ తేదీ వరకు మేడారం మహా జాతర జరుగుతున్న నేపథ్యంలో జిల్లా అధికా రులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా,గ్రేట వరంగల్ మునిసిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన బాషా,అదనపు కలక్టర్ మహేందర్ జీ,ఆర్ అండ్ బి ఈఈఎల్.రాజం, తదితరులు మాట్లాడారు. ఏర్పాటు చేస్తామని ఆర్ అండ్ బి ఈఈ రాజం తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎం.ఎ. భారీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగరాలే, ఏసీపీలు కిరణ్ కుమార్, కిషోర్ కుమార్, భోజరాజు, ఎంవిఐ కంచి వేణు, కుడా పిఓ అజిత్ రెడ్డి, ఆర్ అండ్ బి డిఈ సురేష్ బాబు, తదితరులతోపాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందించిన వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ సభ్యులుగా నియమించబడిన .కొమరనేని లక్ష్మీనారాయణ ,.సూర్య సత్యనారాయణ రాజు ,.గోగినేని వంశీకృష్ణ, యార్లగడ్డ సుశీల ,పోలూరు రవీంద్రనాథ్ రెడ్డి ,దొడ్ల బ్రహ్మానందగౌడ్. సదాశ్రీనివాస్ లకి నూతన కమిటీ నియామకపత్రాలను అందించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో నాయకులు సత్యం గౌడ్,కావూరి ప్రసాద్, వెంకటేష్,నాగయ్య,దగ్గిపాటి,వాసు,రామకోటేశ్వర రావు,శ్రీనివాస్ రావు, రాజేందర్ ప్రసాద్,వెంకట్ రావు,కొఠారి వెంకట్,ఎస్.వి రావు తదితరులు పాల్గొన్నారు.

# లవణం నరేందర్‌కు సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



యాదగిరిగుట్ట అగ్నిమాపక శాఖలో ఫైర్ మెయిన్ కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో ఉత్తమ సేవలు అందించి అంకిత భావంతో విధి నిర్వహణలో ప్రత్యేక పాత్ర పోషించినందుకు యాదాద్రి కలెక్టర్ చేతుల మీదుగా జనవరి 26వ తేదీ 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న లవణం నరేందర్ రామన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది..ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. జమీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు జెల్లా వెంకటేష్ ,కోట సుధాకర్, ,గోదాసు శ్రీను, కొమ్ము శేఖర్, నోముల ప్రవీణ్ ,పల్లపు రవి మహేశ్వర అశోక్, గంగపురం శంకర్, మోటే క్రంతి,లవణం సాయి,బర్ల స్వామి మొహమ్మద్ సలీం,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక పునరావాసం పథకం కింద పంపిణి ...

## ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో మంగళవారం మహిళ శిశు, దివ్యంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకారణాలు, ఆర్థిక పునరా వాసం పథకం కింద పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా సెలెక్ట్ అయిన దివ్యాంగులకు రెట్రో మోటర్ ఐజడ్ వెహికల్(4), బ్యాటరీ వీల్ చైర్ (2), వినికిడి యంత్రాలు (2), ట్రై సైకిల్ (3 ), ఆర్థిక పునరావస పథకం కింద( 6 ) చెక్స్ వారికి పంపిణీ చేసారు.. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున, జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, సిడిపిఓ రమాదేవి, కౌన్సిలర్లు, జిల్లా దివ్యాంగుల కమిటీ సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

